18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 14 మార్చి 2025 | పేజీలు 9

## ఘనంగా ముగిసిన శ్రీవారి తెప్పోత్సవాలు



8లో

# రాబోవు రోజుల్లో పశుగ్రాసానికి గడ్డుకాలం..?

- మండుతున్న వరిగడ్డి రేట్లు
- ట్రక్కు వరిగడ్డి రూ.14 నుంచి రూ.18 వేల పైనే
- ఏడాదిలో రూ.6 వేలు పెరిగిన వైనం
- పాడి రైతులకు తప్పని కష్టాలు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**
పశుగ్రాసం కొరతతో పాడి రైతులు పరేషాన్ అవుతున్నారు. సకాలంలో వర్షాలు కురవకపోవడంతో పశుగ్రాసం కొరత కారణంగా ధరలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. పెరిగిన ధరలతో పశుగ్రాసం కొనుగోలు చేయలేక పశువులను పెంచడానికి రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలపై ఆధారపడి బోర్లు, బావుల కింద పంటలు సాగు చేస్తారు. ఏటా వివిధ రకాలైన గ్రాసం పైర్లను సాగుచేసేవారు. కానీ ఈ ఏడాది ఆ పరిస్థితి లేదు. దీంతో గ్రాసం కొరత ఏర్పడి పశుపోషకులు కటకటలాడుతున్నారు. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో పచ్చిక

మిగతా 2లో

## మామండూరు అటవీ ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం

**మామండూరులోని ఫారెస్ట్ ఏరియాను పరిశీలించిన కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**
మామండూరులోని ఫారెస్ట్ ఏరియాను సందర్శించి సుందరమైన ప్రాంతంగా తీర్చిదిద్ది ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకొస్తామని జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం రేణిగుంట మండలంలోని మామండూరు ఫారెస్ట్ ఏరియాలోని పలు ప్రదేశాలను సందర్శించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శేషాచలం బయోస్ఫియర్ రిజర్వులోని శ్యామల వ్యాలీలోని మామండూరు కమ్యూనిటీ బేసిడ్ టూరిజను ఏర్పాటు చేశామన్నారు. సుమారు ఇక్కడ 100 సంవత్సరాల క్రితమే అటవీ శాఖ భవనాలు ఉన్నాయి. దట్టమైన ఈ అడవులలో సుమారు 80కి పైగా చిరుత పులులు, ఏనుగుల విహారం, 40 పక్షి జాతులు మనకి ఇక్కడ అరుదైన పక్షి జాతులు ఉన్నాయన్నారు. సుమారు నెలకు 6, 7 వేల మంది పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శిస్తున్నారన్నారు. ఈ పర్యాటక ప్రాంతాన్ని సందర్శించడానికి సందర్శకుల కోసం సఫారీ ఏర్పాట్లు అటవీ శాఖ అధికారులు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ పర్యాటక పాంత్రాన్ని మరింత అభివృద్ధి చేసి కమ్యూనిటీ బేస్డ్ ఎకో టూరిజంగా మోడ్‌లో సస్టైనబుల్ టూరిజంగా అభివృద్ధి చేసి ఇంకా ఎక్కువమంది పర్యాటకులను ఆకర్షించే లాగా సఫారీ, వాచ్ టవర్, సరస్సులు చాలా అద్భుతంగా ఉన్నాయని తెలిపారు. ఈ పర్యాటక ప్రాంతాల్లో మంచి నేచురల్

మిగతా 2లో



## చిత్తూరులో దోపిడీకి యత్నించిన దోపిడీ దొంగల అరెస్టు

- దొంగల నుండి మూడు తుపాకులు, 2 కత్తులు స్వాధీనం
- నిందితులు అనంతపురం, కర్నూలు జిల్లాల వాసులు
- దోపిడీకి ప్రయత్నించిన రెండు గంటల్లోనే దొంగలను పట్టుకున్న పోలీసు యంత్రాంగం
- ముఖ్యమంత్రిచే శభాష్ అనిపించుకున్న జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు
- దోపిడికీ పాల్పడిన విధానాన్ని వెల్లడించిన జిల్లా ఎస్పీ



**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:**
జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో బుధవారం ఉదయం గాంధీ రోడ్డు లోని ఓ షాపు యజమాని ఇంటిలోకి దూరి దోపిడీకి ప్రయత్నించిన ఏడు మంది నిందితులను ఎట్టకేలకు దోపిడీకి పాల్పడిన రెండు గంటల్లోనే జిల్లా పోలీస్ యంత్రాంగం అరెస్టు చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ స్వయంగా రంగంలోకి దిగి దొంగలను పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం జిల్లా ఎస్పీ ఆయన బృందాన్ని సాక్షాత్తు అసెంబ్లీలోనే ప్రశంసించారు. ఈ దోపిడీ దొంగలు చేసిన హల్‌చల్‌తో జిల్లా కేంద్ర ప్రజలందరూ భయభ్రాంతులకు గురవ్వడమే కాకుండా బిక్కుబిక్కుమంటూ దొంగలను అరెస్టు చేసేంతవరకు ఉండిపోయారు. గజ దొంగలు సృష్టించిన విధ్వంసం, వారిని పట్టుకోవడంలో పోలీసు యంత్రాంగం చూపిన వివరాలను జిల్లా ఎస్పీ మణికంఠచందోలు గురువారం సాయంత్రం స్థానిక పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. ఎస్పీ మణికంఠ చందోలు మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలోని స్థానికగాంధీ రోడ్డు సమీపంలో పుష్ప కిడ్స్‌వరల్డ్ షాపు యజమాని చంద్రశేఖర్ ఇంటిలోకి దోపిడి దొంగలు ఏడు మంది చొరబడి దోపిడీకి ప్రయత్నించారు అని తెలిపారు. దోపిడీకి ప్రయత్నించిన దోపిడి దొంగలు ఓ మినీ వాహనం ద్వారా ఉదయం 5.30నిమిషాలకు గాంధీ రోడ్డుకు చేరుకున్నారు. అక్కడనుండి మాస్కులను ధరించి షాపు యజమాని చంద్రశేఖర్ ఇంటి వద్ద రెక్కీ నిర్వహించడం ఆ సమయంలో రెండవ అంతస్తులో షాపు యాజమాని చంద్రశేఖర్ భార్య సుమతి షాపును శుభ్రం చేసేందుకు 6.40 నిమిషాలకు ఇంటి మెయిన్ వాకిలిని

మిగతా 8లో

## యూనియన్ బ్యాంక్ దోపిడీ కేసులో అసిస్టెంట్ మేనేజర్ అరెస్టు

**ఖాతాదారుల నగలు తనకా పెట్టి రెండు కోట్ల 80 లక్షలు లూటీ**

**సత్యవేడు, మేజర్‌న్యూస్:**
నియోజకవర్గంలోని నాగలాపురం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సంబంధించి ఇంటి దొంగల దోపిడీ కేసులో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న నిందితుడు ఆరవ సూర్యతేజను బుధవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గురువారం సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సీఐ మురళి ఆధ్వర్యంలోనిందితున్ని మీడియా ముందు ప్రవేశ పెట్టారు. సీఐ మురళి మాట్లాడుతూ నాగలాపురం యూనియన్ బ్యాంకులో

మిగతా 2లో





**రంజాన్ వేళలు**

ఇఫ్తార్ : 6.24 (శుక్రవారం)
సెహరి : 5.05 (శనివారం)

## యూనియన్ బ్యాంక్ దోపిడీ కేసులో అసిస్టెంట్ మేనేజర్ అరెస్టు

(మొదటిపేజీ తరువాయి)

చోటు చేసుకున్న బంగారు నగల తాకట్టు రుణాల దుర్వినియోగంపై సంబంధిత డిప్యూటీ రీజినల్ మేనేజర్ బ్రహ్మయ్య నాగలాపురం పోలీస్ స్టేషన్లో గత నెల 21వ తేదీన ఫిర్యాదు చేశారన్నారు. బంగారు నగల తాకట్టుకు సంబంధించిన రసీదులను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా బంగారునగల రికవరీ సంబంధించి చర్యలు ఉంటుందన్నారు. సస్పెండ్ అయిన గూడూరుకు చెందిన అసిస్టెంట్ మేనేజర్ ఆరవసూర్యతేజ 2023 మే నెలలో బెంగళూరు నుంచి నాగలాపురంకు బదిలీ అయినట్టు ఆయన పేర్కొన్నారు.అలాగే తమిళనాడు సేలంకు చెందిన బ్యాంక్ మేనేజర్ తిరైవరాజ్ పాత్రపై కూడా విచారణ జరుపుతున్నామన్నారు. ఆన్లైన్ ఆటలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.బ్యాంక్ మేనేజర్లే ఇందులో చిక్కుకుని కేసు నమోదైన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.కాగా సస్పెండ్కు గురై అరెస్టు చేసిన అసిస్టెంట్ మేనేజర్, నిందితుడు ఆరవ సూర్యతేజను కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్టు చెప్పారు.ఈ సమావేశంలో నాగలాపురం ఎస్ఐ సునీల్ తదితరులు ఉన్నారు.



## సాగరమాల రహదారులపై సర్వీసు రహదారులు ఇవ్వండి

**గూడూరు, మేజర్న్యూస్:** అదాని కృష్ణపట్నం పోర్ట్కు నిర్మిస్తున్న ఎక్స్ప్రెస్ హైవేలకు ప్రధాన గ్రామాల వద్ద సర్వీస్ రహదారులు ఇవ్వాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. గురువారం మద్యాహ్నం సాగర మాల రహదారులు పరిశీలించడానికి వచ్చిన జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్హెచ్ఎఐ) అధికారులకుబల్లవోలు గ్రామస్తులు కలసి పరిస్థితులను వివరించారు. సాగరమాల భారతమాల రహదారులపై ఉన్న గ్రామాల ప్రజల సమస్యలపై ఎంఎల్ఏ సునీల్కుమార్, ఎంపి గురుమూర్తి ఎన్హెచ్ఎఐ అధికారులకు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీంతో సనిశ్శలనకు వచ్చిన అధికారులకు చింతవరం, బల్లవోలు గ్రామాల వద్ద సర్వీసు రహదారులు ఇవ్వకుంటే ప్రజలు తీవ్ర అవస్థలు పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. దీనికితోడు తీరప్రాంత గ్రామాల నుంచి నిత్యం వందలాది లారీలు సిలికా ఖనిజం రవాణా చేస్తుంటాయని పేర్కొన్నారు. ఈ రహదారిపై ఇక్కడ సర్వీసు రహదారి ఇవ్వడం వలన ఖనిజ రవాణా చేస్తున్న లారీలను నుంచి ప్రభుత్వానికి ఆదాయంతోపాటు మండల ప్రధాన రహదారిపై భారీ వాహనాల రాకపోకలు తప్పుతాయని పేర్కొన్నారు. అదేవిదంగా చిల్లకూరు మండలం ఉడతావారి పార్లపల్లి గ్రామం వద్ద గ్రామీణ రహదారిని బ్లాక్ చేసి చుట్టు తిరగి వెళ్లే విధంగా చేస్తున్నారని ఇక్కడ బాక్స్ టైప్ వంతెన నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. ఎక్స్ప్రెస్ హైవే అయినంత మాత్రాన ప్రధాన గ్రామాల వద్ద అయినా ప్రజల సౌకర్యం కోసం నిర్మాణాలు చేయాలని ప్రజలకు ఉపయోగపడని రహదారులు ఎందుకని ప్రశ్నిస్తున్నారు. ప్రజల వద్ద భూములు తీసుకుని ఆ గ్రామాల ప్రజలకు సౌకర్యాలు కల్పంచక పోవడంపై విమర్శలు చేస్తున్నారు. ప్రజల నుంచి వచ్చిన విన్నపాలను ఎన్హెచ్ఎఐ అధికారులు తీసుకుని ఉన్నతాధికారులకు నివేదికలు ఇచ్చి తగు చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు.



## విద్య సామాగ్రి పంపిణీ

**గూడూరు రూరల్, మేజర్న్యూస్:** మహిళా దినోత్సవాలను పురస్కరించుకొని గురువారం ఆరవ వెంకటమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏపీ బాలికల గురుకుల పాఠశాల జానకిరావుపేటలో పదవ తరగతి పరీక్షలకు వెళుతున్న 46 మంది విద్యార్థినులకు పి.గీతా కుమారి డిప్యూటీ సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ చేతుల మీదుగా పరీక్షా సామాగ్రి పరీక్ష ప్యాడ్ రెండు పెన్స్ ఒక స్కేలు ఒక పెన్సిల్ ఒక షార్ప్నర్ ఒక ఎరేజర్లను ఒక్కొక్కరికిపంపిణీ చేచారు. ఈ కార్యక్రమంలో అరవ వెంకటమ్మ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఆరవ పార్వతయ్య, జిల్లా సభ్యులు విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ., కళాశాల ప్రిన్సిపల్ ఏ.వెంకటేశ్వర్లు పాల్గొనారు.



## రాబోవు రోజుల్లో పశుగ్రాసానికి గడ్డుకాలం..?

(మొదటిపేజీ తరువాయి)

దొరక పశుపోషకులు అల్లాడిపోతున్నారు. ఈ క్రమంలో ఎండు గడ్డి సైతం ధరలు విపరీతంగా పెరిగింది. దీంతో మూగజీవాలు పోషణ భారంగా మారడంతో అధిక శాతం మంది పశువుల్లో గ్రాసం కొనలేక పశువులను తెగనమ్ముకుంటున్నారు. ట్రక్కు రూ.18వేలకు పైగా కొనుగోలు చేయాల్సి వస్తుంది. ఈ ఏడాది గ్రాసం ధర ఆకాశాన్ని అంటుతోంది. గత ఏడాది రూ.10 వేల నుంచి రూ.12వేలు పలకగా ఈ ఏడాది ట్రక్కు వరి గడ్డి రూ.14 వేల నుంచి రూ.18వేల వరకు పలుకుతోంది. దీనికి తోడు ట్రక్కులో వేసినందుకు కూలీలకు రూ.3వేలకు అదనంగా వెచ్చించి వరిగడ్డిని ట్రాక్టర్లో కొనుక్కుని తోలుకెళ్తున్నారు. రైతు ఎండుగడ్డిని కొనాలంటే పాడి రైతులు జంకుతున్నారు. ప్రస్తుతం పాల ధరలు తక్కువగా ఉండటం గ్రాసం దొరక్కపోవడం. దొరికినా అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి రావడంతో పశు పోషకులు పశువులను అమ్ముకొని వదిలించుకునే పరిస్థితులు నేటి రోజుల్లో నెలకొన్నాయి. ఇకనైనా ప్రభుత్వం వారు చొరవచూపి పాడి రైతులకు ఎంతో కొంత ఆర్థిక సహాయం చేయాలని ఆవేదన వ్యక్త పరుస్తున్నారు దీనిపై జిల్లా పశుసంవర్ధక శాఖ తగు చర్యలు తీసుకొని గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు తమ వంతు సహాయంగా ప్రభుత్వం నుంచి పాడి రైతులకు ఆర్థిక సహాయం కల్పించాలని కోరుతున్నారు.





## మామండూరు అటవీ ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం





(మొదటిపేజీ తరువాయి)

వాటర్ కూడా ఉందని తెలిపారు. ఈ పర్యాటక పాంత్రాన్ని సస్టైనబుల్ మోడల్ అభివృద్ధి చేస్తూ ప్లాస్టిక్ నిషేధితగా ఉండాలని తెలిపారు. పర్యాటకలు మంచి ఆహ్లాదకర వాతావరణంలో ఆస్వాదించేందుకు అన్ని రకాల ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం అటవీ శాఖ వారి ద్వారా ఏర్పాటు చేసేలా ప్రణాళికలు చేస్తున్నామన్నారు. త్వరలోనే ఈ పాంత్రాన్ని సుందరమైన ప్రాంతంగా తీర్చిదిద్దామని ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి వివేక్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, రేణిగుంట తాసిల్దార్ సురేష్ బాబు సంబంధిత అటవీశాఖ అధికారులు రెవెన్యూ సిబ్బంది కలరు.



## జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ

**ఆనందంతో హద్దులు మీరి ప్రవర్తించకండి**

**ఆనందంగా ఐక్యతతో మతసామరస్యానికి ప్రతీకగా హోలీ పండుగ జరుపుకుందాం**

**పండుకు పేరుతో ఇతరులకు ఇబ్బంది కలిగించి, మీరు ఇబ్బందులకు గురికావద్దు**



**తిరుపతి బ్యూరో, మేజర్న్యూస్:** హోలీ పండుగ సందర్భంగా రంగులు చళ్ళుతుంటారు. ఎదుటివారికి రంగులు పూయడం, మహిళలపై రంగులు చల్లి అసభ్యంగా ప్రవర్తించడం వద్దు,ఇతరుల మనోభావాలకు ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. అదేవిధంగా ముఖ్యంగా హోలీ పండుగ జరుపుకునేటప్పుడు యువత మరొకరికిఆదర్శంగా ఉండాలి. ద్విచక్ర వాహనాల్లో వెళ్లేటప్పుడు అతివేగంగా ప్రయాణిస్తూ సైలెన్సర్లు ఉడతీసి అతివేగంగా వాహనాలు నడపవద్దు.మనకు తెలియని వారిపై హోలీ పండుగ అంటు రంగులు చల్లవదుని హోలీ పండుగ ముసుగులో అసాంఘిక కార్యక్రమాలు చేపడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుటామన్నారు. రోడ్డు మీద మనం ఏంచేసిన మనలను ఎవరు చూడరనుకుంటే మనం తప్పులో కాలేసినట్లే. జిల్లా వ్యాప్తంగా మనలను ఎప్పుడూ నీఢలాగా సిసి కెమెరాలు గమనిస్తూ ఉంటాయి. అంతేకాకుండా మనలను నీడలాగా జిల్లా వ్యాప్తంగా డ్రోన్ కెమెరాలు వెంటాడుతుంటాయని గుర్తు పెట్టుకోవాలి. హోలీ పండుగ ప్రశాంత వాతావరణంలో జరుపుకునే విధంగా అందరూ ప్లాన్ చేసుకోవాలని తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు విజ్ఞప్తి చేశారు.

## వైద్యం శాంతారామ్ పుట్టిన రోజు వేడుకలు

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ నాయి బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు వైద్యం శాంతారామ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. టీటీడీ పాలక మండలి సభ్యుడిగా నాయి బ్రాహ్మణ సంఘం సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ సంస్థ ఉన్నతి కృషి చేశారని కొనియాడారు.



## తహసిల్దార్‌ను కలిసిన బీజేపీ మండల అధ్యక్షులు

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** చిట్టమూరు తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన కాయల సతీష్‌ని బిజెపి చిట్టమూరు మండల అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్రారెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించారు. మండలంలో నెలకున్న పేదల భూ సమస్యల పరిష్కారానికి పని చేయాలని కోరారు. ఆయన వెంట మాకాణి మునిబాబు, దువ్వూరు శ్రీవర్ధన్ రెడ్డిలు ఉన్నారు.



## గూడూరు డిఎస్పీని కలిసిన కిషోర్ నాయుడు

**చిట్టమూరు మేజర్ న్యూస్:** గూడూరు డిఎస్పి గీతా కుమారిని తెలుగుదేశం పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. గూడూరులోని డీఎస్పీ కార్యాలయంలో గీతా కుమారికి పుష్పగుచ్ఛం అందజేసి, మండలంలోని పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించాలని కోరినట్లు మేజర్ న్యూస్‌కు తెలిపారు.ఆయన వెంట మండల యువ నాయకులు నరమాల అంకబాబు, గణపతిలు ఉన్నారు.



## జయకేతనం సభకు తరలిన జనసైనికులు

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ ఆధ్వర్యంలో పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వద్ద నిర్వహించనున్న జయకేతనం సభకు చిట్టమూరు మండలం నుండి పెద్ద ఎత్తున జనసైనికులు గురువారం బయలుదేరి వెళ్లారు.జనసేన 12వ ఆవిర్భావ సభకు ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మొలకలపూడి నుండి జనసైనికులు బస్సులో తరలి వెళ్లారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా కార్య నిర్వహణ కమిటీ సభ్యులు బసవనూరు భాస్కర్,జనసేన చిట్టమూరు మండల అధ్యక్షులు గోను క్రాంతి, ఉపాధ్యక్షులు చేనుమాటి అక్బర్ కుమార్,గోపాల్, వేణు, సునీల్, జస్వంత్ లతోపాటు జనసైనికులు పలువురు జనసేన, పవన్ కళ్యాణ్ నినాదాలతో ఉత్సాహంగా బయలుదేరి వెళ్లారు.




## వాహనాలు తనిఖీ

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పలు ప్రధాన కూడళ్లలో గురువారం సాయంత్రం గూడూరు టౌన్ సీఐ శేఖర్ బాబు ట్రాఫిక్‌ని కంట్రోల్ చేశారు. సరైన ధ్రువ పత్రాలు లేకుండా జరిమానా వేస్తాము. మోటార్ బైకులు, కార్లు, ఆటోవారిని ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, అట్లు పాటించకుండా, సరైన ధ్రువపత్రాలు లేకుండా, వాహనాలను ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేస్తే కేసులు నమోదు చేసి జరిమానా విధిస్తామన్నారు. తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, గూడూరు డిఎస్పీ గీతా కుమారి సూచనల మేరకు గూడూరు ఒకటవ పట్టణంలో వాహనాలను తనిఖీ చేశారు.



## పల్లెవానిదిబ్బ గ్రామంలో పశువైద్య శిబిరం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండ లపరిధిలోని పల్లెవానిదిబ్బ గ్రామంలో అదాని ఫౌండేషన్‌చే పశువైద్య శిబిరం నిర్వహించారు. గురువారం ఉదయం అదాని ఫౌండేషన్, అదాని కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్, పశుసంవర్ధక శాఖ (లింగవరం), కృష్ణపట్నం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ (కెఎఫ్‌పిసి) సంయుక్తంగా ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించాయి. రైతులకు ఆధునిక, స్థిరమైన పశుసంవర్ధక విధానాలపై అవగాహన కల్పించడంతోపాటు ఆధునిక పద్దతుల్లో పశువుల పెంపకం, వ్యాధి నివారణ, పోషణ నిర్వహణ, అభివృద్ధి విధానాలు, పాల ఉత్పత్తి మెరుగుపరిచే ఉత్తమ విధానాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమానికి పశు వైద్యాధికారులు డా.హరీష్ పశువులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుబ్రహ్మణ్యం, కెఎఫ్‌పిసిఎల్ సిఇఓ వెంకటేశ్వర్లు, ప్రసన్నకుమార్, సాయినాథ్, రైతులు పాల్గొన్నారు.



## తిరుపతిలో హర్యానా మద్యం పట్టివేత.. డిప్యూటీ కమిషనర్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** హర్యానాకి చెందిన గజేంద్రశర్మ అనే వ్యక్తి తిరుపతిలో నాన్ డ్యూటీ పేయిడ్ లిక్కర్‌ను విక్రయిస్తుండగా అతని వద్ద నుంచి సుమారు రూ.లక్షా 28వేల 500లు విలువ చేసే 16 రకాల ప్రీమియం బ్రాండ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్‌శాఖ డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖర్ తెలిపారు. తిరుపతిలోని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హర్యానాకి చెందిన గజేంద్రశర్మ అనే వ్యక్తి తిరుపతిలో ఆయుర్వేద మందులను విక్రయిస్తూ, వ్యాపారం సాగించేవాడు. అయితే గత కొద్దిరోజులుగా తిరుపతిలో బాబు అనే వ్యక్తి, గూడూరులో శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తితో పరిచయం కావడంతో వారి సహకారంతో గజేంద్ర శర్మ, హర్యానా నుంచి ప్రీమియం బ్రాండ్లను తీసుకువచ్చి, తిరుపతిలో విక్రయిస్తూ, డబ్బులు సంపాదించే వారు.దీనిపై తమకు వచ్చిన సమాచారం మేరకు గజేంద్ర శర్మ, బాబుని అదుపులోకి తీసుకుని, విచారణ చేపట్టగా, వారివద్ద నుంచి లక్షా 28 వేల 500 రూపాయిలు విలువ చేసే 109 మద్యం బాటిళు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.దీనిపై మరింతగా దర్యాప్తు చేసి, వాస్తవాలను బయటకు తీసుకురావడానికి టాస్క్ ఫోర్స్ అధికారులు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.





## విద్యార్థులకు పదో తరగతి పరీక్షలు తొలిమెట్టు : డీఎస్పీ గీతాకుమారి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్.:** గూడూరు రెండవ పట్టణంలోని గిరిజన గురుకుల పాఠశాలను సందర్శించి, పదో తరగతి విద్యార్థినిలకు పాఠాలు నేర్పించిన డీఎస్పీ గీతా కుమారి. గూడూరు రెండవ పట్టణ పరిధిలోని గిరిజన గురుకుల పాఠశాలను డిఎస్పీ గీతా కుమారి సందర్శించిన ఆమె పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థినిలతో ముచ్చటించారు. పుస్తకాలు చేత పట్టి ఉపాధ్యాయురాలుగా మారి విద్యార్థినిలకు పాఠాలు చెప్పారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ సమాజంలో మహిళలకు విద్య అవసరం చాలా ఉందని. ఏకాగ్రతతో చదవడం వల్ల మంచి ఫలితాలు సాధిస్తారని అన్నారు. సాధన చేయడం వల్ల భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదుగుతారని విద్యార్థినీలకు బోధించారు.



## ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతిలో కవయిత్రి అతుకూరి మొల్ల 560 వ జయంతి వేడుకలు తిరుపతిలోని అన్ని రాజకీయ పార్టీలు కుల సంఘాల నాయకులు అందరూ కలిసి ఘనంగా నిర్వహించారు. టిడిపి నాయకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాథం మాట్లాడుతూ 560 సంవత్సరాల క్రితమే జంతు బలని నిషేధించడానికి కారణం కవయిత్రి మొల్ల అని అన్నారు. శ్రీకృష్ణదేవ రాయలు నాటి కాలం నుంచి గ్రామాలలోని గ్రామదేవతలకు ఉత్సవాల పేరుతో జంతువులను బలి తీసుకుంటున్న సమయంలో ఆమెకే అమ్మవారు వచ్చి నాకు నరబలి కావాలని అది కూడా గ్రామంలో అగ్రస్థానం వహించే పెత్తందారులు ఒకరిని కోరడంతో అందరూ ఆశ్చర్యపోయి అప్పటినుంచి అమ్మవారికి బలి ఇవ్వడమే మానేశారని నేటికీ చెప్పుకుంటున్నారని తెలిపారు.



## ఆవిర్భావ సభకు తరలి వెళ్లిన జన సైనికులు

**గూడూరు, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు పెద్ద సంఖ్యలో జనసైనికులు తరలి వెళ్లారు. గురువారం ఉదయం ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖరరావు, జనసేన పార్టీ గూడూరు నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ (పిఓసి) కె.మోహన్ ఆధ్వర్యంలో పట్టణంలోని గమల్లపాలెంలోని జనసేన పార్టీ కార్యాలయం నుండి జనసేన నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పలు వాహనాల్లో భారీగా తరలివెళ్లారు. పిఓసి మోహన్ మాట్లాడుతూ జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం పిఠాపురంలో చిత్రాడ సభకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ "జయకేతనం"గా నామకరణం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, జన సైనికులుకి, వీర మహిళలు అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలిచర్ల భాస్కర్, గోను క్రాంతి కుమార్ పట్టణ కార్యదర్శి ఉప్పు సాయి కిరణ్, వంశీ,కుమార్, చిల్లకూరు మండలం నాయకులు మనోజ్‌కుమార్, కార్తీక్, మహేష్, రవి, సుధీర్, శివాజీ, కోట మండలం నాయకులు గురుబాబు, కోటయ్య చిట్టమూరు నాయకులు అక్బర్ కుమార్,భాస్కర్ వాకాడు నాయకులు సునీల్ జనసైనికులు సనత్, నవీన్, విజయ్, మస్తాన్, శ్రీనివాసులు, మురళి, విశ్వ, స్వరూప్, వెంకీ తదితరులు పాల్గొన్నారు.





## బెజవాడ కనకదుర్గమ్మ సేవలో ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారిని గురువారం రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

## కవయిత్రి మొల్ల తెలుగు జాతికి చేసిన సేవలు చిరస్మరణీయం

### - చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** వాల్మీకి రచించిన రామాయణాన్ని సంస్కృతం నుండి సరళంగా అందరికీ అర్థమయ్యే రీతిలో తెలుగు భాషలోకి అనువదించిన తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్ల అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతి సందర్భంగా జిల్లా స్థాయి కార్యక్రమములో భాగంగా జిల్లా సచివాలయం లోని పాత గ్రీవెన్స్ హాల్ లో కవయిత్రి మొల్ల చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాల్మీకి రామాయణాన్ని కేవలం 5 రోజులలో సంస్కృతం నుండి 6 కాండలతో 871 పద్యాలతో తెలుగులో అనువదించారన్నారు. కవయిత్రి మొల్ల 16వ శాతాబ్ది కవిగా పేర్కొంటున్నారన్నారు. మొల్ల పై పోతన కవితా ప్రభావం ఎక్కువగా ఉందన్నారు. సమాజం పట్ల చురుకుగా వ్యయహరించే వారని, ఆమె చురుకుదనం, ప్రజ్ఞను గమనించిన రాయలవారు ఆమెకు సన్మానం చేసి 10 ఎకరాల పొలాన్ని బాహుకరించారని, ఇప్పటికీ ఆ పొలాన్ని కుమ్మరి వారి తోట గా పిలుస్తారన్నారు. తిక్కన వారసుల వద్ద



కవితా మెళకువలు నేర్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమానికి బిసి వెల్ఫేర్ అధికారి రబ్బానీ బాషా, కలెక్టరేట్ ఏఓ కులశేఖర్,ముఖ్య ప్రణాళికాధికారి సాంబశివా రెడ్డి, కుమ్మర శాలివాహన జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ దామోదరం,రాష్ట్ర కార్యదర్శి కంచర్ల దేవరాజులు, పులివెందల వెంకటేష్, పలమనేరు కె.ఎల్లప్ప కె.కిష్టప్ప, చిత్తూరు డి.గంగులప్ప, పి.మహేష్, బి.కుమార్ రాజా, ఏ.జగదీష్ మరియు బి.సరళ, ఏ.కృష్ణమ్మ, తదితరలు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కార దిశగా రీసర్వే పక్రియ

### - కలెక్టరు డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** రైతుల భూ సమస్యలు పరిష్కార దిశగా రీసర్వే పక్రియ చేస్తున్నామని. బోనుపల్లిలో ఇది వరకు రీసర్వే ప్రక్రియలో దొర్లిన తప్పులను సరిచేసి... పక్కాగా రీసర్వే చేపట్టడం జరుగుతుందని తిరుపతి కలెక్టరు డాక్టర్ ఎస్.వేంకటేశ్వర్ చెప్పారు. తొట్టంబేడు మండలం బోనుపల్లి గ్రామంలో గురువారం శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, స్థానిక రైతులతో కలసి కలెక్టరు బోనుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి రీసర్వేపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ గత మాసంలో రాష్ట వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని. అందులో ముఖ్యమంత్రి, అలాగే మంత్రులు, శాసన సభ్యులు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అత్యధిక శాతం వస్తున్న సమస్యలు భూ సమస్యలే ఎక్కువగా ఉన్నాయని. ఇదివరకు జరిగిన భూ సర్వేలో దొర్లిన తప్పుల వలన గందరగోళం పరిస్థితి ఏర్పడిందని. ఆ తప్పులను సరిచేసి పక్కాగా రీసర్వే చేయడం జరుగుతుందని తెలిపారు. రీ సర్వే, రెవెన్యూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన సమస్యలు తహసీల్దార్లు, ఆర్ఐలు, వీఆర్వోలు ఆర్డీవో స్థాయిలో క్షేత్రస్థాయిలో రైతులకు సంబంధించిన సమస్యలను ఏ విధంగా పరిష్కరిస్తున్నారో తెలుసుకోవడానికి బోనుపల్లెకు రావడం జరిగిందన్నారు. బోనుపల్లెలో రీ సర్వే వలన జాయింట్ ఖాతాలు, వన్ బి సమస్యలు, భాగపరిష్కారం, సాదాబైనాభి అయి సాగులో ఉన్న వారికి పట్టాలు లేకపోవడం వంటి సమస్యలను తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. కాళంగి నది వలన పంట పొలాలు మునిగిపోవడం జరిగిందని రైతులు తెలిపారన్నారు. రోజు వారీ ప్రణాళికతో క్షేత్రస్థాయిలో ఈ గ్రామ సమస్యలను ఏ విధంగా పరిష్కారం చూపాలో ఆర్డీవో,తహసీల్దారును ఆదేశించడం జరిగిందన్నారు. రైతులతో సమావేశం నిర్వహించి ఎటువంటి అవకతవకలు లేని రీ సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాల వలన వంట నష్టపరిహారం కూడా పొందలేకపోయారని. ధాన్య సేకరణ అవకాశం ఉన్న సంబంధిత వ్యవసాయ అధికారుల అవగాహన లోపం వలన ఈ పక్రియ జరగలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు మధుసూదనరావు. మండల సర్వేయరు హరినాథ్, సీనియరు అసిస్టెంటు నారాయణ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## “స్వచ్ఛ సర్వేక్షన్”లో చిత్తూరుకు ఓటెయ్యండి

### - మేయర్ ఎస్ అముద

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా చేపడుతున్న ప్రజా అభిప్రాయ సేకరణలో చిత్తూరు నగరానికి ఓటు వేసి మొదటి స్థానంలో నిలపాలని నగర మేయర్ ఎస్ అముద పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం నగరపాలక కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో స్వచ్ఛ సర్వేక్షన్ ఓటింగ్ పై రూపొందించిన పోస్టర్లను మేయర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకింగ్ కోసం దేశవ్యాప్తంగా ఓటింగ్ కార్యక్రమం జరుగుతుందని.. ఆన్ లైన్లో జరిగే ఓటింగ్ కార్యక్రమంలో నగర ప్రజలు, యువత, మహిళలు, ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని.. చిత్తూరు నగరానికి పాజిటివ్ గా ఓటింగ్ చేయాలన్నారు. కమిషనర్ పి నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ.. ఓటింగ్ ఎలా చేయాలనే అంశాలపై ప్రతి వార్డు సచివాలయంలోనూ, నగరపాలక సామాజిక మాధ్యమాల్లో క్యూఆర్ కోడ్, స్వచ్ఛ సర్వేక్షన్ లింక్ అందుబాటులో ఉందన్నారు. నగర ప్రజలంతా ఓటింగ్లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## సమ్మర్ స్టోరేజ్ తాగునీటి పథకాన్ని పరిశీలించిన జడ్పీ సీఈఓ

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సమీపంలో ఆర్డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న సమ్మర్ స్టోరేజ్ తాగునీటి పథకాన్ని జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు పరిశీలించారు. గురువారం ఎంపీడీవో చంద్రశేఖర్ఆర్డబ్ల్యూఎస్ డిఈ శైలజ, మండల పరిషత్ ఏఈ ఇబ్రహీంఖాన్ తదితరులతో కలిసి సమ్మర్ స్టోరేజ్ తాగునీటి పథకాన్ని సీఈఓ రవికుమార్ నాయుడు పరిశీలించడం జరిగింది.మండలంలో దాదాపు 16 గ్రామాలకు సమ్మర్ స్టోరేజ్ తాగునీటి పథకం ద్వారా తాగునీరు సరఫరా అవుతున్నట్టు ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూఎస్ డిఈ శైలజ సీఈఓ దృష్టికి తెచ్చారు.ఈ నేపథ్యంలో వీటి నిర్వహణ కోసం 13 లక్షల రూపాయలను మంజూరు చేస్తామన్నారు. అనంతరం స్థానిక జెడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డితో కలిసి మండల పరిషత్ అతిథి గృహ భవనాన్ని పరిశీలించారు.అతిథి భవన మరమ్మత్తు పనులు తుది దశలో ఉందని జడ్పిటిసి విజయలక్ష్మి చెప్పారు. అయితే ఫర్నిచర్స్,ఫ్యాన్లు వంటివి సమకూర్చుకోవడానికి నిధులు అవసరమని తెలియజేశారు.వెంటనే ఇందుకు అవసరమైన నిధులను మంజూరు చేసి భవనం ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని సీఈవో రవికుమార్ నాయుడు హామీ ఇచ్చారు.ఈ నేపథ్యంలో సీఈవో రవికుమార్ నాయుడును జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి సాలువ కప్పి సన్మానించారు. అనంతరం మరమ్మతు పనులు జరుగుతున్న మండల పరిషత్ కార్యాలయాన్ని కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దేవిక, పంచాయతీరాజ్ విస్తరణాధికారి తరుణాక్ష రెడ్డి, పంచాయతీ సెక్రటరీ మునిరవికుమార్, సర్పంచులు రవి రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఏపీ పాలిసెట్ -2025 నోటిఫికేషన్ విడుదల

**కుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కళాశాలల్లో డిప్లమా కోర్సులలో ప్రవేశాల కొరకు, రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణా మండలి వారు నోటిఫికేషన్ విడుదల చేసినట్టు కుప్పం పట్టణంలోని డాక్టర్ వైసి జేమ్స్ ఎన్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జగన్నాథరావు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. వాటి వివరాలు ఇలా ఉన్నాయి. పాలిటెక్నిక్ కోర్సుల ప్రవేశాల కొరకు బుధవారం నుండి ఆన్లైన్ లో దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైనట్లు తెలిపారు. పాలిసెట్ - 2025 దరఖాస్తు చేసుకొనుటకు ఏప్రిల్ 15 వరకు అవకాశం ఉందని, దరఖాస్తుదారులకు ప్రవేశ పరీక్షను ఏప్రిల్ 30వ తేదీన కుప్పం, పలమనేరు కేంద్రాలలో నిర్వహిస్తారని తెలిపారు. ప్రస్తుతము 10వ తరగతి పరీక్షలు వ్రాయు విద్యార్థులు, 10వ తరగతి పాసైన వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని ప్రకటించారు. పాలిసెట్ కు దరఖాస్తు చేసుకొను వారు తమ 10 వ తరగతి పరీక్ష హాల్ టికెట్టు, పాస్ పోర్టు సైజు కలర్ ఫోటో, ఆధార్ కార్డు, ఓటిపికి సెల్ ఫోను, దరఖాసు రుసుము చెల్లించుటకు ఏ.టి.ఎం కార్డు తప్పకుండా తీసుకు రావలెనని తెలిపారు. దరఖాస్తు రుసుము ఓ.సి, బి.సి. లకు రూ 400/- గాను, ఎస్.సి, ఎస్.టి. లకు రూ.100/- గాను వుంటుందని చెప్పారు. ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొను వారు డా౹౹. వై.సి. జేమ్స్ మెన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వారు ఏర్పాటుచేసిన సహాయ కేంద్రంలో గాని, పలమనేరు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల వారు ఏర్పాటు చేసిన సహాయ కేంద్రంలో గాని ఉచితంగా రిజిస్టరు చేసుకోవచ్చని, లేదా ఇంటర్ నెట్ సెంటర్ సైతం ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుదారులకు పదవ తరగతి పరీక్షలు అయిన తరువాత, ఏప్రిల్ మొదటి వారంలో పాలిసెట్ కు ఉచిత కోచింగ్, ఉచిత మెటీరియల్ ఇవ్వడం జరుగుతుందన్నారు. వివరములకు 9490309037 8 9989064100 నంబర్ల ద్వారా సంప్రదించాలని సూచించారు.



# ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న సాయంను లబ్ధిదారులకు వివరించండి

## – చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ,బీసీ ఇండ్ల నిర్మాణానికి అదనంగా 50 వేల నుండి లక్ష వరకు అందిస్తున్న ప్రభుత్వ ఆర్థిక సాయం గురించి లబ్ధిదారులకు తెలియజేసి ఇంటి నిర్మాణ పనుల్లో పురోగతి ఉండేలా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హౌసింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాసచివాలయం లోని సమావేశపు మందిరం నందు జిల్లా కలెక్టర్ హౌసింగ్ శాఖ పురోగతిపై హౌసింగ్ డి ఈ, ఈఈ, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ఏఈలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేదల సొంతింటి కల ను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడం లో భాగంగా ఇది వరకే ఇంటి నిర్మాణాలు చేపట్టి అర్థాంతరం గా ఆగిన ఇండ్ల నిర్మాణాల పురోగతి కి ఎస్సీ,ఎస్టీ, బీసీల లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణానికి అదనంగా రూ. 50 వేల నుండి లక్ష వరకు ప్రభుత్వ ఆర్థిక సాయం అందజేయనున్నట్లు తెలిపారు. తద్వారా 17,898 మంది లబ్ధి దారులకు రూ.119.65 కోట్లు లబ్ధి పొందనున్నట్లు తెలిపారు. ఈ విషయంపై క్షేత్రస్థాయిలో ఇండ్ల నిర్మాణాలు చేపట్టే లబ్ధిదారులకు అవగాహన కల్పించి వివిధ దశలలో ఉన్న ఇండ్ల నిర్మాణాల పూర్తికి చర్యలు చేపట్టాలన్నారు.అదనపు సాయం పొందేందుకు బేస్మెంట్ లెవెల్ స్థాయిలో ఏఈ, రూఫ్ లెవెల్ స్థాయిలో, డి ఈ రూఫ్ కాస్ట్ స్థాయిలో బాధ్యత తీసుకొని ఇండ్ల నిర్మాణ పూర్తికి చర్యలు చేపట్టాలన్నారు. ఈనెల 15 నుండి 23 వరకు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సాయం పై వివరించే ప్రక్రియను చేయాలన్నారు. కంప్లీషన్ స్టేజ్ కి సంబంధించి ప్లాస్టింగ్, ఫ్లోరింగ్,కిటికీలు, తలుపులు, ఇంటి బయట లోపల పెయింటింగ్ మిగిలిన అన్ని పూర్తిస్థాయిలో పూర్తి చేసిన సమయంలోనే కంప్లీట్ స్టేజి వస్తుందని తెలిపారు. మండలాల వారీగా ఎంపీడీఓలు, హౌసింగ్ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రణాళిక బద్ధంగా ఇండ్ల నిర్మాణాల పురోగతి కి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ గోపాల్ నాయక్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

# రామాయణాన్ని తెలుగుభాషలోకి అనువదించిన కవయిత్రి మొల్ల

## : జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** వాల్మీకి రచించిన రామాయణాన్ని సంస్కృతం నుండి సరళంగా సామాన్యులకు సైతం అర్థమయ్యే విధంగా తెలుగుభాషలోకి అనువదించి రాసిన ఘనత కవయిత్రి మొల్ల వారిది అని జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు పేర్కొన్నారు. గురువారం స్థానిక తిరుపతి కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్ నందు జిల్లా వెనుకబడిన సంక్షేమ శాఖ అధికారి వారి ఆధ్వర్యంలో శ్రీ మొల్లమాంబ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిఆర్వో హాజరై పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్వో నరసింహులు మాట్లాడుతూ... కడప జిల్లా గోపవరం గ్రామంలో కుమ్మరి కుటుంబంలో జన్మించిన ఆతుకూరి మొల్ల 16వ శతాబ్దపు తెలుగు కవయిత్రి అన్నారు. ఆమె రచనా శైలి చాలా సరళమైనది, రమణీయమైనద న్నారు. తాళ్లపాక అన్నమయ్య (అన్నమాచార్య) భార్య తాళ్లపాక తిమ్మక్క తర్వాత చెప్పుకోదగ్గ రెండవ తెలుగు కవయిత్రి మొల్ల అని కీర్తించారు. శ్రీరాముని చరితమును ఎందరో ఎన్నో విధములుగా రచించినప్పటికీ సామాన్యులకు సైతం అర్థమయ్యే విధంగా తెలుగు భాషలో మొల్ల రామాయణాన్ని సరళంగా 5 రోజుల్లోనే రాయడం ఆమె ప్రత్యేకత అన్నారు. కార్యక్రమంలో జిల్లా బి.సి సంక్షేమ శాఖ అధికారిణి జ్యోత్స్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోజ్ మాండ్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, కలెక్టరేట్ ఎఓ భారతి, బిసి సంక్షేమ అధికారులు, సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో దిల్ రూబ చిత్ర బృందం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దిల్ రూబ చిత్ర బృందం దర్శించుకున్నారు. గురువారం ఉదయం విఐపి విరామ సమయంలో సినీ కథానాయకుడు కిరణ్ అబ్బవరం, సినీ దర్శకుడు విశ్వ కరణ్, సినీ కథానాయకిలు నజియా దవిసోన్, రుక్షర్ దీల్లోన్ లు స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేద ఆశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల కిరణ్ అబ్బవరం మీడియాతో మాట్లాడుతూ తాను కథానాయకుడిగా నటించిన దిల్ రూబ సినిమా శుక్రవారం విడుదల కనుందని తెలిపారు. ప్రతి సినిమా విడుదలకు ముందు స్వామి వారి ఆశీస్సులు పొందడం అనవాయితీగా వస్తుందన్నారు. దిల్ రూబ మూవీ అందరికీ నచ్చుతుందని, మూడు సినిమాలు ప్రీ ప్రొడక్షన్ పనుల్లో ఉందని చెప్పారు. త్వరలోనే వాటిని ప్రకటిస్తామని తెలిపారు.



## టీటీడీ సీవీఎస్వోగా

# బాధ్యతలు స్వీకరించిన వి.హర్షవర్ధన్ రాజు



**తిరుమల, మేజర్‌న్యూస్:** టీటీడీ సీవీఎస్వోగా గురువారం శ్రీవారి ఆలయంలో బాధ్యతలు స్వీకరించిన వి.హర్షవర్ధన్ రాజు. గురువారం తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. టీటీడీ డిప్యూటీ ఈవో లోక నాథం వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. హర్షవర్ధన్ రాజుకు శ్రీవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను డిప్యూటీ ఈవో లోకనాథం అందించారు.

# కుప్పంలో పర్యటించిన సింగపూర్ ప్రతినిధులు



**కుప్పం, మేజర్ న్యూస్:** సింగపూర్ దేశానికి చెందిన సుర్భాన జార్జ్ కన్సల్టేన్సి సభ్యులు గురువారం కుప్పం పట్టణంలో పర్యటించారు.ఈ సందర్భంగా వారు పట్టణంలోని హరిత రిసోర్స్, జమిందార్ పార్క్, డి.కే.పల్లి పార్క్, బస్టాండు, ఎన్.టి.ఆర్. స్టేడియం, కొత్తపేట మార్కెట్ కాంప్లెక్స్, పట్టణములోని 11 ప్రధాన కూడళ్ళను పరిశీలించారు. ఈ సందర్భంగా పురుపాలక సంఘం కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కుప్పం పట్టణ అభివృద్ధిలో భాగంగా డి.పి.ఆర్ సిద్ధం చేయడానికి సింగపూర్ ప్రతినిధులు పట్టణంలో పర్యటించినట్టు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన విధంగా రాష్ట్రంలోనే ఆదర్శ పట్టణంగా తీర్చి దిద్దడానికి ప్రణాళికలు సిద్ధం చేసి, కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సింగపూర్ కన్సల్టెన్సీ ప్రతినిధులు, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.



# నేడు నారా భువనేశ్వరి కుప్పం పర్యటన

**కుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీ ఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి శుక్రవారం కుప్పం నియోజకవర్గంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఉదయం 9.05 గంటలకు హైదరాబాద్ నుండి బెంగళూరు పయనం అవుతారు. 10.20 గంటలకు బెంగళూరు ఎయిర్ పోర్టుకు చేరుకొని మధ్యాహ్నం 12.15 గంటలకు శాంతిపురం మండలం రాళ్ళబుదుగురు కోదండ స్వామి ఆలయానికి చేరుకుంటారు. స్వామి వారి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. రాళ్ళబుదుగురు నుండి కదిరి ముత్తనపల్లి చేరుకొని సిద్దేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న పెద్ద దేవర జాతరలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3.00 గంటలకు బెంగళూరు విమానాశ్రయానికి ప్రయానమ వతారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించండి

## – జిల్లా వైద్యాధికారి డి సి హెచ్ ప్రభావతి

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** కేంద్రానికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డి సి హెచ్ ప్రభావతి అన్నారు. గురువారం ఆమె పెనుమూరు మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. స్థానికంగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, రోగులకు అందిస్తున్న చికిత్సల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య బృంద హాజరు రిజిస్టర్లను పరిశీలించి సి హె చ్ సి నిర్వహణ తీరును గమనించారు. అన్ని రకాల ఔషధాలు సరఫరా అవుతున్నాయా అని ఆరా తీశారు. రక్తపోటు, డయాబెటిక్ పరీక్షలు ప్రతి రోజు సగటున ఎంత మందికి నిర్వహిస్తున్నారు. రాపిడ్ టెస్ట్ కిట్లు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వాక్సినేషన్ రూంను సందర్శించి శీతలీకరణ ఉంచిన వాక్సిన్ లను, స్టోర్ రూంలో మందుల గడువు తేదీలను పరిశీలించారు. ఈ తనిఖీలలో ఫార్మసీ సూపర్వైజర్ విజయ్ కుమార్, సామాజిక ఆరోగ్య కేంద్ర సూపర్వైజర్ ఇర్షాద్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో స్టోర్ రూమ్ అసౌకర్యంగా ఉందని దానికి అంత మందులను భద్రపరచలేకపోతున్నామంటూ తెలిపారు. అలాగే సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రతిరోజు రోగుల సంఖ్య పెరుగుతుందని దీనికి తోడు వేసవికాలదృష్ట ఆరోగ్య కేంద్రంలో అదనపు బెడ్లు ఏర్పాటుకై తాత్కాలికంగా షెడ్యూల్ పట్టు చేయాలని వైద్యాధికారులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. అలాగే సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణ, పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. కనీసం రెండు రోజులకు ఒకసారి అయినా ఆసుపత్రి పరిసరాలు శుభ్రం చేసేలా సిబ్బందిని ఆదేశించారు. స్థానికంగా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను, సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంల వైద్యాధికారి గీతా కుమారి, సంధ్య, నిర్మలాదేవి ,వైద్య సిబ్బంది హెడ్ నర్సు నిర్మలదేవి, సీనియర్ ఫార్మసీ అధికారి ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.





# సీఎం చంద్రబాబును కలిసిన టీటీడీ బోర్డు మెంబర్ సభ్యులు శాంతారామ్

**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు శాంతారామ్ తన కుటుంబ సమేతంగా సీఎం చంద్రబాబు నాయుడును గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేక ప్రసాదాన్ని ముఖ్య మంత్రికి అందజేసారు. ఈ సందర్బంగా సి.ఎం శాంతరామ్‌తో ఆప్యాయంగా మాట్లాడుతూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. శాంతారామ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులు పొందినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి అభివృద్ధికి నాయీ బ్రాహ్మణ కులస్థుల అభివృద్ధికి ముఖ్యమంత్రి 12 రకాల పథకాలను అందించి, ఇప్పటికే దేవాలయాలలో పని చేస్తున్న నాయీబ్రాహ్మణ కులస్థులకు వేతనాలు పెంచడంతో పాటు.. రాష్ట్రంలోని 1200 దేవాలయల కమిటి సభ్యులుగా నాయిబ్రాహ్మణులకు అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా టీటీడీ పాలక మండలి సభ్యులు శాంతరామ్ అభిమానులు, అనుచర గణం ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని కుప్పం పట్టణంలోని శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు అన్నదాన కార్యక్రమాన్ని సైతం నిర్వహించారు.



## బీజేపీ ఎంపీ డీకే అరుణకు ధన్యవాదాలు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని పార్లమెంట్లో గళం విప్పిన తెలంగాణ బీజేపీ ఎంపీ డీకే అరుణకు, అసెంబ్లీ సమావేశంలో గళం విప్పిన ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి లకు మండల వాల్మీకి సంఘ నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర వాల్మీకి సంఘ వ్యవస్థాపకులు పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా అధ్యక్షులు గడిదేసి వెంకటరమణ, గౌరవ అధ్యక్షులు దొరస్వామినాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, పలమనేరు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు తలారి రమేష్, పలమనేరు సమన్వయకర్త మల్లప్ప, పెద్దపంజాణి యూత్ అధ్యక్షులు పెద్దారికుంట హరి మరియు మండల, పంచాయతీ నాయకులు మహిళ దినోత్సవ శుభాకాంక్షలతో పాటు ఆంధ్రప్రదేశ్ వాల్మీకి కుటుంబ సభ్యుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. పెద్దపంజాణి మండలం రాయలపేటలో జరిగిన అభినందన కార్యక్రమానికి విచ్చేసిన వాల్మీకి సోదరులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



## అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** అక్రమంగా ఆంధ్ర మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు ఆయన కథనం మేరకు మండలంలోని దిగువపల్లి పంచాయతీ కొలింపల్లిలో అక్రమ మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం వచ్చింది. దీంతో ఏఎస్ఐ వాసు సిబ్బందితో తరలి వెళ్లి గ్రామంలో దాడులు నిర్వహించారు . ఈ దాడుల్లో అదే గ్రామానికి చెందిన మురళీకృష్ణ అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా అదుపులకు తీసుకొని అతని నుంచి 15 ఆంధ్ర ప్రదేశ్కు చెందిన వీఎస్ఓపి క్వార్టర్ బాటిల్లను స్వాధీనపరచుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

## గాయపడిన ఏఎస్ఐ మృతి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని ఆర్కేవిబి పేట గ్రామానికి చెందిన ఏ ఎస్ఐ గురు స్వామి పూడి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందిన మృతదేహాన్ని స్వగ్రామం ఆర్కే పేటకు తీసుకురావడంతో మృతదేహానికి వడమాలపేట చెందిన పోలీసులు సిబ్బంది గురుస్వామి భౌతిక కాయానికి నివాళులు అర్పించిన వారి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలిపిన జీడి నెల్లూరు నియోజకవర్గ టిడిపి నియర్ నాయకులు నిధి. ఈ కార్యక్రమంలో కార్వేటి నగరం పార్టీ ప్రెసిడెంట్ చంగల్రా యలు యాదవ్, చిత్తూరు పార్లమెంట్ రైతు అధ్యక్షులు నాగేశ్వరరా రాజు, హేమంత్ రెడ్డి, చంద్రమౌళి, రాము మాజీ సర్పంచ్‌లు సర్పంచ్ చిరంజీవి, సర్పంచ్ రవి బాలకృష్ణారెడ్డి, శ్రీనివాసులు, లోకేష్, గ్రామానికి చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించడం జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు.

## టీడీపీ సీనియర్ నాయకురాలి మృతి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని ఎం ఎం మిలన్ పంచాయతీ ఎం కృష్ణాపురం గ్రామానికి చెందిన దేవి భౌతిక కాయానికి నివాళులు అర్పించిన వారి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలిపిన జీడి నెల్లూరు నియోజకవర్గ టిడిపి నియర్ నాయకులు నిధి. ఈ కార్యక్రమంలో కార్వేటి నగరం పార్టీ ప్రెసిడెంట్ చంగల్ రాయలు యాదవ్ చిత్తూరు పార్లమెంట్ రైతు అధ్యక్షులు నాగేశ్వరరా రాజు ఎం ఎం విలాసం మాజీ సర్పంచ్ చిరంజీవి, రవి రాజు లక్ష్మి, బాలకృష్ణారెడ్డి, శ్రీనివాసులు, లోకేష్,పార్టీ నేతలు మరియు యువ నాయకులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన గువ్వల రమేష్ రెడ్డి



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి గురువారం సంప్రదాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పట్టణంలో ఇటీవల ప్రతిష్టాపన జరిగిన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామికి పట్టు వస్త్రాలు అందించి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం మండలంలోని పెద్ద కొండా మరి పంచాయతీ నాగిరెడ్డిపల్లిలో జరిగిన గంగ జాతర కార్యక్రమానికి వెళ్లి అక్కడ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రమౌళి, కుమార్ రెడ్డి, బాలిరెడ్డి, పవన్ కుమార్, అర్జున్ రాయల్, రమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళ దినోత్సవం

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేటకు చెందిన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలు అంతా కలిసి మహిళాదినోత్సన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. సేవా సమితి గౌరవ అధ్యక్షురాలు మన్నెముద్దు పద్మజ,సెక్రటరీ బండారు శారద అద్వర్యం లో దేవాంగ సంక్షేమ సంఘం కార్యాలయం లో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా మహిళా దినోత్సవం కేకును కట్ చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందజేసిన దేవాంగ మహిళలలను సన్మానించి సత్కరించారు. ఉత్తమ మహిళా సేవకురాలు సర్టిఫికెటును కూడా అందజేశారు, అలాగే పట్టణంలో పనిచేస్తున్న మహిళా హొమ్ గార్డును కూడా ఈ సందర్భముగా దేవాంగ కులానికి చెందిన మహిళలంతా కలిసి సన్మానించి సత్కరించారు,అనంతరం మునిసిపల్ మహిళా కార్మికులకు చీరలు పంపిణి చేశారు,అలాగే వారందరికీ భోజనాలు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బుద్ది విజయలక్ష్మి ,లవిశెట్టి కృష్ణవేణి, పులి శైలజ, వెలుగోటి త్రివేణి, ఇంకా ఉమ్మిటి చంద్రలక్ష్మి, గుమ్మిడి శైలజ, గుమ్మడి గౌరీ ,గుమ్మడి శాలిని, మన్నె ముద్దు నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. తిరుపతి జిల్లాలోని అన్ని ప్రధాన కేంద్రాల్లో విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాశారు. గురువారం జరిగిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం కెమిస్ట్రీ పేపర్ కామర్స్ పేపర్ సోషియాలజీ పేపర్ , ఫైన్ ఆర్ట్స్ , మ్యూజిక్ పేపర్, ఒకేషనల్ పబ్లిక్ పరీక్షలకు 32,187 మంది విద్యార్థులు హాజరయ్యారని ఆర్ఐఓ వెల్లడించారు. జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పబ్లిక్ పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగాయని, గురువారం పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 32,187 మంది విద్యార్థులు హాజరయ్యారని ఆర్ఐఓ జీ.వి.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 86 జనరల్, 12 ఒకేషనల్ కేంద్రాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కెమిస్ట్రీ, కామర్స్, సోషియాలజీ, ఫైన్‌ఆర్ట్స్, మ్యూజిక్, ఒకేషనల్ పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షకు జనరల్ 31,898 మంది, ఒకేషనల్లో 1,190 మంది మొత్తం 33,088 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా జనరల్లో 780, ఒకేషనల్లో 121 మంది, మొత్తం 901 మంది పరీక్షకు గైర్హాజరయ్యారని వివరించారు. పరీక్షా కేంద్రాలలో తాగునీటి వసతి, పోలీసు బందోబస్తు, మెడికల్ క్యాంపు, సీసీ కెమెరాల ఏర్పాటుతో పర్యవేక్షణ, విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు వెళ్లేందుకు వీలుగా బస్సుల సౌకర్యం కల్పించామని ఆర్ఐఓ ఆ ప్రకటనలో తెలిపారు. పరీక్షలు బాగా రాశామని వివిధ కళాశాల విద్యార్థులు ఈ సందర్భంగా వెల్లడించారు. అదే విధంగా సుదూర ప్రాంతాల నుంచి వచ్చి తిరుపతి ప్రధాన కేంద్రంలో చదువుతున్న విద్యార్థుల కోసం ఆర్టీసీ వాళ్లు తిరుపతి నుంచి కడప, తిరుపతి నుంచి మదనపల్లి, తిరుపతి నుంచి అనంతపురం, తిరుపతి నుంచి నగరి, తిరుపతి నుంచి నెల్లూరు, తిరుపతి నుంచి రాయచోటి, తిరుపతి నుంచి కుప్పం, తిరుపతి నుంచి చిత్తూరు, తిరుపతి నుంచి కదిరి వంటి ప్రధాన మార్గాలలో ప్రత్యేకమైన బస్సు సౌకర్య ఏర్పాట్లను చేయడం ద్వారా తమ ప్రయాణానికి అసౌకర్యవంతం లేకుండా ఉంటుందని విద్యార్థులు కోరారు.



## గ్యాస్ వినియగదారులకు ఎలాంటి కష్టాలుండకూడదు



**నగరి, మేజర్‌న్యూస్:** గ్యాస్ పంపిణీలో వినియోగదారులకు ఎలాంటి కష్టాలు ఉండకూడదని జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి, వినియోగదారుల సంఘం ప్రధాన కార్యదర్శి జ్యోతినాయుడు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ సూచనల మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ప్రధానమైన ఉచిత గ్యాస్ పంపిణీ నిర్వహణపై ఆరాతీయడానికి నగరి పట్టణంలోని హెచ్‌పీ గ్యాస్ ఏజన్సీ కార్యాలయానికి వెళ్లిన ఆయన నిర్వాహకులతో చర్చించారు. వినియోగదారులకు ఎలాంటి కష్టాలు ఉండకూడదని, ప్రజలు ఇబ్బందిపడకూడదని ఏజన్సీ వారికి సూచించారు. బుక్‌చేసినవారికి ఇళ్లవద్దకే సిలిండర్లు సరఫరా చేయాలన్నారు. ఒక స్టాక్ పాయింట్ వద్ద సిలిండర్లు ఉంచి అక్కడికే వినియోగదారులను రమ్మని సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని అలాంటివి జరగరాదన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లకు బ్యాంకు ఖాతాలకు కొందరికి పడడం లేదని వాటి వివరాలు తెలుసుకోవడానికి వచ్చేవారికి ఎందుకు పడటం లేదో సక్రమంగా వివరించాల్సిన బాధ్యత ఏజన్సీలకు ఉందన్నారు. ఎందుకు అలాచేయలేదని ప్రశ్నించారు. దీనిపై ఏజన్సీ నిర్వాహకులు సమాధానమిస్తూ వెంకటరమణ హెచ్‌పీ గ్యాస్ గ్రామీణ విట్రాక్ట్ ఏజన్సీ ద్వారా నగరి, నగరి రూరల్, విజయపురం, నింద్ర, పిచ్చాటూరు కలిపి 15261 సిలిండర్ కనెక్షన్లు ఉన్నాయని అందులో 9613 అర్హుల జాబితాలో ఉన్నది. ఇందులో 8510 మందికి సబ్సిడీ జమఅయిందన్నారు. మిగిలిన 1103 మంది ఏజన్సీలో ఎంట్రీ చేసుకోలేదని వారు కూడా వారి వివరాలతో నమోదు చేసుకుంటే వారికి కూడా జమఅవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘం గౌరవ అధ్యక్షులు సుబ్రమణ్యం, ఏజన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామిని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి దర్శించుకున్నారు. గురువారం ఉదయం విఐపి విరామ సమయంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకు న్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేద ఆశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల హిందూ ఉద్యోగులను మాత్రమే తిరుమలలో విధులు నిర్వహించేలా టీటీడీ, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయం.అన్యమతస్తులపై వేగవంతంగా చర్యలు తీసుకోవాలి.తిరుమలకు సంబంధం లేకుండా ఇతర డిపార్టుమెంట్లకు బదిలీ చేయాలి .ఇతర దేవాలయాల్లో ఉన్న అన్యమతస్తులను సైతం బదిలీ చేయాలి. యోగి కాసిరెడ్డి నాయనా ఆశ్రమం విషయంలో అధికారుల వ్యవహార శైలి సోచనీయం. నూతన రాజకీయాలకు నాంది పలికిన నారా లోకేష్‌కు మా ధన్యవాదాలు సొంత నిధులతో కూల్చిన కట్టడాలు నిర్మిస్తాం అని లోకేష్ ప్రకటించడం సంతోషమని, ధార్మిక విషయాల్లో అధికారులు జోక్యం అనవసరం.అత్యుత్సాహం అధికారులు ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదు అని తెలిపారు.



## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నియోజకవర్గం సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సంబంధిత లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గురువారం ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తండ్రి జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు చెక్కులను పంపిణీ చేశారు. చిత్తూరు రూరల్ మండలం బీఎన్‌ఆర్ పేటకు వి.చెన్నకేశవులు శెట్టి రూ.38,914, నాయని చెరువుకు చెందిన కె.లోకేష్ రూ.3.27లక్షలు, గుడిపాల మండలం 189కొత్తపల్లికి చెందిన ఎస్.లలిత రూ.1.12లక్షలు, చిత్తూరుకు చెందిన ఎం.చిన్నమ్మ -రూ.3.17లక్షలు చెక్కులను అందించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినా అధికారులు అడ్డుకుంటున్నారు



**కుప్పం, మేజర్‌న్యూస్:** హైకోర్టు ఉత్తర్వు లు ఇచ్చినా తన విధులకు అధికారులు అడ్డుపడుతున్నారంటూ కుప్పం పట్టణం దలవాయి కొత్తపల్లి మూడవ సెగ్మెంట్ సంఘమిత్ర రేష్మ భాను ఆవేదన వ్యక్తం చేసారు. గురువారం ఆమె పాత్రికేయు లతో మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా సంఘమిత్రగా తను ఎటువంటి అభియోగాలు లేకుండా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అయితే గత కొంతకాలంగా తనను విధుల నుండి తొలగించాలన్న ఉద్దేశంతో కొంతమంది తన విధులకు అడ్డుపడుతున్నట్టు ఆమె తెలిపారు. ఈ విషయ మై తను హైకోర్టును ఆశ్రయించగా తన విధులు తాను సక్రమంగా నిర్వహించుకునేలా హైకోర్టు వారు స్టే ఆర్డర్ ఇవ్వడం జరిగిందన్నారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు విధులు నిర్వహించుకోవాల్సిందిగా కుప్పం మున్సిపల్ కమిషనర్ సైతం సూచించినట్టు తెలిపారు.అయినా మెప్మా అధికారి ఒక్కరు మాత్రం తన విధులకు అడ్డుపడుతూ తనకు అండగా ఉన్న మహిళ గ్రూపు సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్టు ఆమె ఆరోపించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు గుర్తించి, తనకు, తనకు అండగా ఉన్న మహిళా గ్రూపు సభ్యులకు న్యాయం చేయవలసిందిగా ఆమె కోరారు.

## 15న చెరువుల చేపల వేలం పాట

కార్వేటినగరం మేజర్‌న్యూస్: మండలంలోని కేఎం పురం పంచాయతీ కార్యాలయం నందు మత్స్య శాఖ పరిధిలోని రెడ్డి చెరువు, చిన్న కమ్మ చెరువు, చెరువులకు సంబంధించి చేపలు పట్టడానికి హక్కులకు 1434 పసలి లీజుకు ఇవ్వడానికి బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని పూర్తి వివరాలకు 9490730435,9573204817 సంప్రదించాలని రామ్మోహన్ మత్స్య శాఖ అభివృద్ధి అధికారి కృష్ణాపురం సంప్రదించాలన్నారు.

## వైసీపీది యువత పోరు కాదు.. దగా పోరు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** వైసీపీ "యువత పోరు" పేరుతో తలపెట్టిన కార్యక్రమం చాలా హాస్యాస్పదంగా ఉందని పలమనేరు నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు మురళి అన్నారు. పలమనేరు టీడీపీ కార్యాలయంలో టి ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు గురువారం విలేకరుల సమావేశం జరిగింది. సమావేశంలో మురళి మాట్లాడుతూ 2014- 2019 అప్పటి టిడిపి పాలనలో 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయెంబర్స్ మెంట్ ఇస్తే.. జగన్ రెడ్డి పాలనలో దానిని కుదించి కాలయాపన చేస్తూ 7 లక్షల పేద విద్యార్థులను మోసగించిందని విమర్శించారు. ఈ విషయం పై వైసిపి నేతలు సిగ్గు లేకుండా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు?. వైసీపీ ప్రభుత్వంలో పెట్టిన బకాయిల కారణంగా డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ట్రిబుల్ ఐటీ ఇతర కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు ఎన్నో కష్టాలు పడ్డారని గుర్తుచేశారు. ఉన్నత విద్య చదివే అవకాశం లేకుండా విద్యార్థులు ఎన్నో ఉద్యోగ అవకాశాలు కోల్పోయారన్నారు. ఐదేళ్లలో ఏడాదికి నాలుగు విడతలు ఎగ్గొట్టి కేవలం ఫీజులకే 4,271 కోట్ల రూపాయలు బకాయిలు పెట్టింది ఎవరని ప్రశ్నించారు? చెల్లించని ఫీజులకు కూడా పెద్ద పెద్ద ప్రకటనలు ఇచ్చి దగా చేసింది వైసీపీ ప్రభుత్వం అన్నారు. మీ మాయ మాటలు నమ్మే పరిస్థితుల్లో నేటి యువత లేదన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సునీల్ రాజు, సతీష్ కుమార్,యశ్వంత్,మహేష్ బాబు, బాలవిన్, మురళి, కుమార్ అనిల్ కుమార్, గణేష్ , గణేష్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## మున్సిపాలిటీలో బహిరంగ వేలం

**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు పురపాలక సంఘ కార్యాలయం నందు 13-3-2025న ఉదయం జరిగిన బహిరంగ వేలంలో ఈ క్రింది వారు హెచ్ పాట పాడి ఉన్నారు. ఇందులో వాటి వివరాలు భూమి దొడ్డి చెరువు ఎం మార్ కొండయ్య, 1,51,000 జీఎస్టీ27,180 మొత్తం178,180, చింత చెట్లు ఈ శ్రీనివాసులు 2,650, జీఎస్టీ 477 మొత్తం 3,127 మొత్తం 1,53, 650, జీఎస్టీ 27, 657, మొత్తం1,81,307 నీళ్ల కుంట చెరువు డాక్టర్ వైయస్సార్ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ షాప్ నెంబర్ 12 జే ఆర్ వై మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ షాప్ నెంబర్ 11 లకు మాంసపు దుకాణంలో రూమ్ నెంబర్ 2 కు సరైన డిపాజిట్ దారులు లేనందున వాయిదా వేయడం జరిగింది.

**15న పురపాలక సంఘం సాధారణ సమావేశం :** ఈనెల 15వ తేదీ ఉదయం 11 గంటలకు పలమనేరు పురపాలక సంఘ కార్యాలయము కౌన్సిల్ హాలు నందు సాధారణ సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి అధ్యక్షతన జరుపబడును కావున మున్సిపల్ వైస్ చైర్మన్ గుల్జార్, టు రవి, కౌన్సిలర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు తప్పక హాజరు కావాలని తెలిపారు.

## ఛలో పిఠాపురం జనసేన పార్టీ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ సభకు శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇంచార్జి వినుత కోటా ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 4 మండలాలు పట్టణంనకు సంబంధించిన జనసేన పార్టీ మండల అధ్యక్షులు, నాయకులు వీర మహిళలు మరియు జన సైనికులు ఆధ్వర్యంలో 4 బస్సులు. 50 కార్లలో బయలుదేరారు.

## బీసీ కార్పొరేషన్ లోన్‌లకు 252 మంది లబ్ధిదారులు హాజరు



**తడ, మేజర్‌న్యూస్:** మండల కార్యాలయం నందు గురువారం నిర్వహించిన బీసీ కార్పొరేషన్ లోన్ లకు ఇంటర్వ్యూలను యు బి ఐ బ్యాంక్ మేనేజర్ ఎంపీడీవో ఎన్ విజయకుమార్ ఎంపీపీ కెలవి రఘు రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల అప్లై చేసుకున్న 277 మందికి గాను అందులో నలుగురి అప్లికేషన్ తిరస్కరించగా మిగిలిన 273 మందికి గాను 252 మంది హాజరైనట్లు అందులో 21 మంది ఇంటర్వ్యూకి గైర్హాజరైనట్లు ఎంపీడీవో ఇన్ విజయ్ కుమార్ తెలిపారు. అదేవిధంగా కార్యాలయం రాలేటువంటి దివాంగులకు వారి కార్యాలయం బయటనే ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు త్వరలో వీరందరికీ ప్రభుత్వం లోన్లు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, తడమండల ప్రజలు ఉన్నారు.

## బీజేపీలో చేరిన శానం బట్ల మురళి రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ చంద్రగిరి సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో శానంభట్ల గ్రామానికి చెందిన మురళి రెడ్డి బిజెపిలో చేరారు. అదేవిధంగా ఇటీవలే జిల్లా అధ్యక్షులు సామంతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీ తీర్థంపుచ్చుకున్న నర్సింగాపురం గ్రామానికి చెందిన డి.వి.రమణసీనియర్ నాయకులను కలిశారు. వీరిని సీనియర్ నాయకులు బిజెపి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ చంద్రగిరిలో భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం సమష్టిగా పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ముఖ్యంగా యువ నాయకులు పార్టీలోకి రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. దేశ రక్షణ కోసం ఏర్పడిన ఏకైక పార్టీ బీజేపీ అని తెలిపారు. ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో ప్రతి గడపకు చేరేలా కృషి చేయాలని వారు సూచించారు. అనంతరం మురళి రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తానని, పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తారని తెలిపారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు మునిగంగి రెడ్డిని, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుబ్రమణ్యం యాదవ్ ని, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట మునిని మురళి రెడ్డి, డి.వి.రమణ దుశాలవతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు చంద్రగిరి మండల అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు దొరస్వామి, దీన దయాల్ నాయుడు, నవీన్ కుమార్ రెడ్డి, రూపేష్ కుమార్, హిందూ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



### హెూలీ పేరుతో హద్దులు దాటితే

# చట్ట పర చర్యలు తప్పవు : చిత్తూరు టూటౌన్ సీఐ



**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** హెూలీ పండుగను సురక్షితంగా, బాధ్యతతో ఆనందంగా జరుపుకోవాలని అలాగే ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా పండుగను ఆస్వాదించాలని అలా కాకుండా హద్దులు దాటితే మాత్రం చట్టపరమైన చర్యలు తప్పవని టూ టౌన్ నెట్టి కంఠయ్య స్పష్టం చేశారు. ఎవరి స్వేచ్ఛకు భంగం కలిగించకుండా హెూలీ పండుగ మీ కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా జరుపుకోవాలని, హెూలీ పండుగ సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలంతా పోలీసులకు సహకరించాలని తెలిపారు. హెూలీ పండుగ పేరుతో ఎవరైనా ఇతరులపై బలవంతంగా రంగులు చల్లితే కఠిన చర్యలు తీసుకుంటామని, ముఖ్యంగా మహిళలతో అసభ్యంగా ప్రవర్తించినా, వేధించినా చట్టపరమైన చర్యలు తప్పవని, ఎవరైనా బలవంతంగా చందాలు వసూలు చేస్తే, వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. చర్మానికి మరియు పర్యావరణానికి హానికరం కాని సహజ రంగులను మాత్రమే ఉపయోగించాలన్నారు. అలాగే నీటి బెలూన్లు, గాజు పొడి కలిపిన రంగులు వాడరాదు తెలిపారు. ఇతరులపై బలవంతంగా రంగులు వేయకుండా, పరస్పర గౌరవంతో పండుగను జరుపుకోవాలని సూచించారు. ఎవరైనా ఎదుటి వ్యక్తుల అనుమతి లేకుండా బలవంతంగా రంగులు పూయడం, శారీరక లేదా మానసిక వేధింపులకు గురిచేయడం తీవ్ర నేరంగా పరిగణించబడుతుంది. మద్యం సేవించి వాహనం నడిపే వారి మీద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ పండుగ సమయంలో మీ అజాగ్రత్త రెండు కుటుంబాలలో మీ కుటుంబంతో పాటు అవతలి వారి కుటుంబంలో కూడావిషాదం నింపవచ్చు సూచించారు. ద్విచక్ర వాహనాలు లేదా ఇతర వాహనాలలో వీధుల్లో ఇతరులకు ఇబ్బందులు కలిగించే విధంగా తిరగడం, భారీ శబ్దాలు చేయడం అనుమతిలేదు అని తెలిపారు. సామాజిక మాధ్యమాలలో వదంతులు వ్యాప్తి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. తప్పుడు సమాచారాన్ని పంపిన వారిమీద, షేర్ చేసిన వారి మీద చర్యలు ఉంటాయని తెలిపారు. పోలీసు శాఖ సూచనలను ప్రజలందరూ పాటించాలని, పండుగను ఆనందంగా జరుపుకోవాలని సిఐ కోరారు. ఏదైనా అత్యవసర పరిస్థితిలో 100/112 నెంబర్లకు తెలియజేయాలని కోరారు.

## రానున్న రోజుల్లో మరింత ప్రకాశించునున్న ఫార్మసీ



**రామచంద్రాపురం, మేజర్‌న్యూస్:** రాబోయే రోజుల్లో మరింత ప్రకాశించునున్న ఫార్మసీ యనీ మెయిన్ స్ప్రింగ్ వ్యవస్థాపకులు కరిసెట్టి బసప్ప అన్నారు బుధవారం మండల పరిధిలోని వెంకట్రామాపురంలో ఉన్న సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో క్లినికల్ రీసెర్చ్ హెచ్ఈఓఆర్, సిఆర్ఓ రంగాల్లో స్కోప్, ఉద్యోగ అవకాశాలు పై కెరియర్ గైడెన్స్ సెషన్ నిర్వహించారు ఈ సందర్భంగా కరిసెట్టి బసప్ప మాట్లాడుతూ మనిషి మనుగడ ఉన్నంతకాలం అనారోగ్యం వెంటాడుతున్న కాలం ఫార్మసీ రంగానికి మాంద్యం ఉండదని ఫార్మసీ విద్యకు అనేక రకాల ఉద్యోగాలకు అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం నిరంజన్ బాబు మాట్లాడుతూ మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలు కలిగి ఉన్నవారు ఫార్మా మార్కెటింగ్ ఫార్మా కో విజిలెన్స్ క్లినికల్ డేటా ప్రాసెసింగ్‌లలో చాలా ఉద్యోగాలు ఫార్మసీ చదువు చదువుకున్న వారికి మెరుగ్గా అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అడ్మినిస్ట్రేటర్ డైరెక్టర్ లక్ష్మయ్య వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలం పరిశీలన



**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండలంలోని రామభద్రాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గోళ్ళ హరిణి విజ్ఞప్తి మేరకు ఇంటి స్థలం లేని పేదవారికి స్థలాన్ని పరిశీలించిన స్థానిక ఎమ్మార్వో జయంతి తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ప్రకారం ఇల్లు లేని పేదలను గుర్తించి అర్హులైన వారికి 3 సెంట్లు మంజూరు చేసి ఇంటి పట్టాలు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ళ హేమాద్రి నాయుడు, ఆర్ఐ రామసాయి, మండల సర్వే గోపీనాథ్, రామభద్రాపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

## పార్టీని నమ్ముకున్న వడ్డెరలకు న్యాయం చేయండి



**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర వడ్డెర సంఘ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ కార్పొరేషన్ చైర్మన్ దేవర్ల మురళి మాట్లాడుతూ.రాష్ట్రంలో వడ్డెరలు 30 లక్షల జనాభా కలిగి ఉన్నామని, 100%లో 70 శాతం మంది టీడీపీని నమ్ముకుని ఉన్నామని, విద్య ఉపాధిలో వెనుకబడి ఉన్న తమకు కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు.ఎస్టీ జాబితాలో చేరిస్తే తమ కులస్తులకు ఎంతో న్యాయం జరుగుతుందని, అదే పక్క రాష్ట్రం కర్ణాటకలో వడ్డెరలను ఎస్సీ జాబితాలో చేర్చారని, కర్ణాటకలో వడ్డెర్లు 8 మంది ఎమ్మెల్యేలు కలిగి ఉన్నారని, ఐఏఎస్‌లు ఐపీఎస్‌లు కలిగి ఉన్నారని, ఆంధ్ర రాష్ట్రంలో బిసి ఏగా గుర్తింపు కలిగి ఉన్నామన్నారు. గత ప్రభుత్వం 2019 : 2024 మధ్య జగన్మోహన్ రెడ్డి వడ్డెర్లను ఎస్సీ జాబితాలో చేరుస్తామని, వడ్డెర అభివృద్ధి కోసం 500 కోట్లు మంజూరు చేస్తామని మాట తప్పిన ప్రభుత్వంగా మాకు ఏమీ చేయకపోవడం మా దురదృష్టమన్నారు. కూటమి ప్రభుత్వం ఆలోచించి కాణిపాకం దేవస్థానంలో తమకు డైరెక్టర్లుగా ఆయన స్థానం కల్పించాలని కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర సంఘ సంఘం అధ్యక్షులు దేవర్ల మురళి, జిల్లా అధ్యక్షులు రవి, మండల అధ్యక్షులు అశోక్, మండల నాయకులు మురగయ్య, సురేష్, ఆనంద్, జగదీష్ పాల్గొన్నారు.

## వాకర్స్‌కు మజ్జిగ పంపిణీ

-ఘనంగా ప్రారంభమైన వినాయకసాగర్ మజ్జిగ వారోత్సవాలు



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** గురువారం స్థానిక కరకంబాడి రోడ్డులోని వినాయకసాగర్ నందు వినాయకసాగర్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో రోజు రోజుకు ముదురుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని వాకింగ్‌కు వచ్చే వాకర్స్ కు ఉచితంగా మజ్జిగ,మినరల్ వాటర్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మజ్జిగ ధాత అయినటువంటి వాకర్స్ ఇంటర్నేషనల్ రీజినల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ విచ్చేసారు. ఈ సందర్భంగా ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ వేసవితాపాన్ని తట్టుకునేందుకు వాకర్స్ మజ్జిగ,మినరల్ వాటర్ ను వితరణ చేయడం ఆనందంగా ఉందని, కార్యవర్గసభ్యులచే వారం రోజులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించి మజ్జిగ వారోత్సవాలుగా నామకరణం చేసి,వాకర్స్ యొక్క అభ్యున్నతికి తొడ్పడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వినాయకసాగర్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు సుబ్రహ్మణ్యం రాజు, లాయర్ చంద్ర, సాయిబాబా రెడ్డి, రామసుబ్బా రెడ్డి, రామస్వామి, సాయి కృష్ణంరాజు, సుజాత, విజయలక్ష్మి, నరసింహయ్య, దేవేంద్ర, నాగముని తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ నగర్ అభివృద్ధి పట్టించుకోండి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని రాజీవ్ నగర్ వాసులు మౌలిక వసతులు లేక ఆ ప్రాంత ప్రజలు సతమత మవుతున్నారని, ఎమ్మెల్యే. ప్రభుత్వం దృష్టి సారించాలని సిపిఎం ఏరియా కార్యదర్శి గంధం మణి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ నగర్‌లో గురువారం సిపిఎం ప్రజా చైతన్య యాత్ర ప్రారంభమైంది. స్థానికులు పలు సమస్యలను నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా తమ ప్రాంతంలో సీసీ రోడ్లు, మురుగు కాలవలు, వీధి దీపాలు సక్రమంగా ఏర్పాటు చేయలేదని వాపోయారు. ఇళ్లపైనే 33 కేవీ విద్యుత్ తీగలు వెళుతుండడంతో నిత్యం భయాందోళనలు మధ్య జీవితాలు వెల్లదీస్తున్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ తీగలను ఇళ్లపై కాకుండా రోడ్డు పక్కన వెళ్లేలా చొరవ తీసుకోవాలని కోరారు. కనీసం తాగునీటి సమస్య కూడా పరిష్కరించలేని స్థాయిలో పాలక ప్రభుత్వాలు ఉన్నాయంటూ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, గెడి వేణు, కుమార్, మనోహర్, సి గురవయ్య, రంగస్వామి, గురునాథం తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కలిగిన ఇద్దరు అరెస్టు

**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** రూరల్ మండలం ప్రోహిబిషన్ ఎక్సైజ్ పరిధిలో గురువారం అవిలాలకు చెందిన వెంకటేష్, సాయి తేజల వద్ద 600 గ్రాముల కలిగిన గంజాయి ఉండడంతో రూరల్ ఎక్సైజ్ అధికారులు అరెస్టు చేయగా, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు తిరుపతి వారు 15 రోజులు రిమాండు విధించారు.

# రూ.45లక్షల విలువ గల ఎర్రచందనం స్వాధీనం

## ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** తిరుపతి సమీపంలోని పుత్తూరు అటవీ ప్రాంతంలో అక్రమంగా రవాణా చేస్తున్న 112 ఎర్ర చందనం దుంగలతో పాటు రవాణాకు ఉపయోగించిన కారును తిరుపతి ఎర్రచందనం టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకుని, దీనికి సంబంధించి ఇద్దరు స్మగ్లర్లను అరెస్టు చేశారు. ఎర్రచందనం అక్రమరవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి.శ్రీనివాస్ అదేశాల మేరకు డీఎస్పీ (ఆపరేషన్స్) జి.బాలిరెడ్డి మార్గనిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ కెఎస్కె.లింగాధర్ టీమ్ స్థానిక అటవీ అధికారులు వడమాలపేట, నారాయణవనం ఎఫ్బీఓలు కుమారస్వామి, నూర్ అబ్జలాల్‌ల సహకారంతో పుత్తూరు మీదుగా నారాయణ వనం వరకు ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను తనిఖీ చేసుకుంటూ వెళ్లారు. బుధవారం తిరుమలకుప్పం మెయిన్ రోడ్డులోని రామ సముద్రం గ్రామం వద్ద వాహనాలను తనిఖీ చేపట్టారు. వాహనాల తనిఖీలను గమనించిన ఇద్దరు వ్యక్తులు వారి వాహనం దిగిపారిపోవడానికి ప్రయత్నించారు. టాస్క్ ఫోర్సు పోలీసులు వెంటనే స్పందించి, వారిని వెంబడించి పట్టుకున్నారు. వాహనం తనిఖీ చేయగా అందులో 112 ఎర్రచందనం దుంగలు లభించాయి. వీటి విలువ రూ.45లక్షల ఉంటుందని అంచనా వేశారు. దుంగలతో పాటు స్మగ్లర్లను తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్‌కు తరలించగా, ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




# ఘనంగా ముగిసిన శ్రీవారి తెప్పోత్సవాలు





**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో ఐదు రోజుల పాటు జరిగిన శ్రీవారి వార్షిక తెప్పోత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. చివరి రోజు శ్రీ మలయప్పస్వామి శ్రీదేవి, భూదేవి సమేతంగా తెప్పపై విహరించి భక్తులకు కనువిందు చేశారు. ముందుగా స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను శ్రీవారి నాలుగు మాడ వీధుల్లో ఊరేగించి శ్రీవారి పుష్కరిణి వద్దకు తీసుకొచ్చారు. రాత్రి 7 గంటలకు విద్యుద్దీపాలతో సర్వాంగసుందరంగా అలంకరించిన తెప్పపై శ్రీభూ సమేతంగా మలయప్పస్వామివారు ఆశీనులై పుష్కరిణిలో ఏడు చుట్లు విహరించి భక్తులను కటాక్షించారు. మంగళవాయిద్యాలు, వేదపండితుల వేద పారాయణం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంకీర్తనల మధ్య తెప్పోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చినజీయర్ స్వామి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్.వి.ఎన్.భట్టి, డిప్యూటీ ఈఓ లోకనాథం, పేష్కార్ రామచంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# చిత్తూరులో దోపిడీకి యత్నించిన దోపిడీ దొంగల అరెస్టు



(మొదటిపేజీ తరువాయి)

తెరవడంతో దోపిడీకి పాల్పడిన వారిలో చిత్తూరుకు చెందిన సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి పక్కా ప్రణాళికతో తెచ్చుకున్న తుపాకుల ద్వారా కత్తుల ద్వారా ఆమెను భయపడించి డబ్బులు, నగలు ఎక్కడ ఉన్నాయని అడగడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఆ సమయంలో ఇంట్లోనే ఉన్న చంద్రశేఖర్ వారిని ప్రతిఘటించేందుకు ప్రయత్నించగా దోపిడీ దొంగల్లోని మిగిలిన సభ్యులు చంద్రశేఖర్‌పై దాడి చేయడంతో చంద్రశేఖర్‌కు నుదుటిపైన కుడి చెయ్యి పై తీవ్ర గాయాలయ్యాయి అని తెలిపారు. అలాగే ఆ గాయాలతోనే చంద్రశేఖర్ వారి కుటుంబ సభ్యులు గట్టిగా రక్షించాలని కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు తక్షణం పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. సమాచారం అందుకున్న తమ సిబ్బంది కేవలం రెండు నిమిషాల్లో సంఘటన స్థలంలోకి చేరుకోవడంతో పోలీసులను చూసి దోపిడీకి ప్రయత్నించిన గజదొంగలు తప్పించుకోవాలని గోడ పైనుంచి దూకడంతో సుబ్రమణ్యం కు గాయాలు అయినట్లు తెలిపారు. అలాగే సమాచారాన్ని తెలుసుకున్న తాను కూడా సంఘటనా స్థలానికి చేరుకొని తమ పోలీసు సిబ్బంది, ప్రజల సహకారంతో నలుగురు నిందితులను అక్కడికక్కడే పట్టుకోవడం జరిగిందన్నారు. దోపిడి కి ప్రయత్నించిన ఏడు మందిలో నలుగురిని పట్టుకోవడంతో ముగ్గురు లోపలే ఉన్నట్లు స్థానికులు చెప్పడంతో ప్రత్యేక బలగాలతో సుమారు గంటపాటు గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందని ఎస్పీ తెలిపారు. అయితే మిగిలిన ముగ్గురు అక్కడినుండి పరారైనట్లు సమాచారం అందడంతో తక్షణం జిల్లా సరిహద్దు ప్రాంతాలంతా అప్రమత్తం చేయడం జరిగిందని తెలిపారు. ఆ గాలింపులో భాగంగా సంఘటనా స్థలం నుండి పారిపోయిన ఆ ముగ్గురిని కూడా గురువారం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల సమయంలో టూ టౌన్ సీఐ నెట్టి కంఠయ్య స్థానిక కాణిపాకం క్రాస్ వద్ద అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు.

అరెస్టు అయిన వారిలో మొదటి ముద్దాయి సుబ్రహ్మణ్యం కర్నూలు జిల్లా నంద్యాల నగరంలోని సాయిబాబా నగర్ కు చెందిన వ్యక్తి అని ఇతగాడి పై ఆరు కేసులు నమోదయిందని అందులో రెండు హత్య కేసులు నాలుగు దొంగతనం కేసులు కూడా ఉన్నాయని గతంలో ఇతను 10 సంవత్సరాల పాటు జైలు శిక్ష కూడా అనుభవించాడని తెలిపారు. మొదటి ముద్దాయి అయినా సుబ్రహ్మణ్యం 10 సంవత్సరాల క్రితం నంద్యాల జిల్లా నుండి చిత్తూరు చేరుకుని ఇక్కడ ఎస్ఎల్వి పేరుతో ఫర్నిచర్ దుకాణాన్ని నిర్వహించి అందులో పూర్తిగా నష్టం వాటిల్లడంతో ఈ దోపిడీ ప్రయత్నానికి పాల్పడ్డాడని తెలిపారు. అలాగే మరో నిందితుడు అయిన ఇబ్రహీం కడప జిల్లా పొద్దుటూరు నగరానికి చెందిన వ్యక్తి కాగా మరో నిందితుడు నవీన్ కుమార్ నంద్యాల జిల్లాకి చెందిన నిందితుడిగా పేర్కొన్నారు. వీరీతో పాటు అనంతపురంకు చెందిన దొమ్మర రామాంజనేయులు, దొమ్మర రాజశేఖర్, దొమ్మర నెట్టి కంఠయ్య, కర్నూలు జిల్లాకు చెందిన కుంచం సంపత్ కుమార్ ఉన్నారన్నారు. ఇందులో రామాంజనేయులు, రాజశేఖర్ , నెట్టికంటయ్యలు అన్నా తమ్ముళ్ళని తెలిసిందన్నారు. వీరందరూ కూడా చిత్తూరు నగరంలో జరిగిన దోపిడి హల్‌చల్‌లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు వీరందరిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు తెలిపారు. అలాగే ప్రధాన నిందితుడైన సుబ్రహ్మణ్యం పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నంలో గోడ మీద నుంచి దూకడంతో తీవ్ర గాయాలు కావడంతో ప్రస్తుతం అదను ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని చికిత్స అనంతరం అతనిని కూడా జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. దోపిడి దొంగలను పట్టుకోవడంలో సాహసమైన పాత్రను పోషించిన స్థానిక ప్రజలను, ప్రత్యేకించి నిమిషాల వ్యవధిలో సంఘటనల స్థలానికి చేరుకొని దొంగలను అత్యంత సాహసంతో ధైర్యంతో అదుపులోకి తీసుకున్న తమ సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలియడంతో పాటు రివార్డును సైతం అందించారు. జిల్లాలో కొత్త వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తమ ప్రాంతానికి చెందని వారు ఎవరైనా అనుమాన స్పదంగా తిరుగుతుంటే తక్షణం పోలీసులకు ఫిర్యాదు చేయాలని అలాగే యువత ద్వారా ప్రజల కూడా అనుమానాస్పదులపై ప్రత్యేక దృష్టి ంచాలని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు పిలుపునిచ్చారు.







జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి
వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా
తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా
అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు | ఎన్.లక్ష్మినారాయణ |
|---|---|
| ( బ్రాంచ్ మేనేజర్) | (రీజనల్ మేనేజర్) |
| ఫోన్ నెంబర్ : 9346318232 | ఫోన్ నెంబర్ : 6301107116 |





## ఘనంగా మహిళా దినోత్సవం

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** మండల విద్యాశాఖ కార్యాలయ ఆవరణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రాథమిక ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలో పనిచేయు మహిళ ఉపాధ్యాయులందరినీ మెమెంటులతో సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులు పుష్పలత పుదిపట్ల హైస్కూల్ రికార్డ్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మిలను మండల ఉపాధ్యాయులు తరపున ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు కేశవరెడ్డి, తిరుమలమ్మ మాట్లాడుతూ మండలంలో బాలికల విద్యాభివృద్ధికి మహిళా ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని తెలియజేయడం జరిగినది. వివిధ రంగాలలో మహిళల యొక్క కృషిని ప్రశంసిస్తూ వారి యొక్క గొప్పతనాన్ని తెలియజేయడం జరిగినది. కార్యక్రమంలో మండల ఉపాధ్యాయ సంఘ నాయకులు లింగమూర్తి, జగన్మోహన్ రెడ్డి, సుధాకర్ నాయుడు, బాబు రమేష్, డిటి నాగరాజు, వెంకటరమణ, శంకర, కెవిఎస్ ఆచారి, ఏవి సుబ్రహ్మణ్యం, లోకనాథరెడ్డి, పి మోహన్ తదితరులు పాల్గొనడం జరిగినది.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి చిత్రపటాన్ని సన్నిధి వీధుల్లో ఊరేగించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాజశేఖర్, కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు అధ్యక్ష సంఖ్యలో పాల్గొన్నారు.

## చౌడేపల్లి మండల ప్రభుత్వ ఖాజీగా ముఫ్తీ షేక్ అబ్దుల్ సుభాన్



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మండల కాజీగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ముక్తి షేక్ అబ్దుల్ సుభాన్ నియమితులయ్యారు. ఈ మేరకు పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి చౌడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డిలు ఆయనకు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా చౌడేపల్లి ముఫ్తీ షేక్ అబ్దుల్ సుభాన్ మాట్లాడుతూ తనమీద నమ్మకంతో అప్పగించిన పనిని శ్రద్ధా శక్తులతో పార్టీకి నాయకులకు మంచి పేరు తెస్తానని తేలిపారు. అనంతరం చల్లా రామచంద్రారెడ్డి రమేష్ రెడ్డి ముస్లిం సంప్రదాయ ప్రకారం సత్కరించి పుష్ప గుచ్ఛాన్ని అందజేసారు. కార్యక్రమంలో హమీద్ ఖాన్ ఎస్ ఎం డి గని మండల ముస్లిం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్కిల్ యాప్‌తో బహుళ ప్రయోజనాలు

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** వ్యవసాయ క్షేత్రం నుంచి స్కిల్ యాప్‌తో బహుళ ప్రయోజనాలు ఉంటాయని మండల వ్యవసాయ అధికారిని జ్యోతి రిసోర్స్ పర్సన్ చంద్రశేఖర్లు అన్నారు గురువారం స్థానిక రైతు సేవ కేంద్రంలో మండల వ్యవసాయ శాఖ సిబ్బందికి




రైతులకు స్కిల్ యాప్ పై డిజిటల్ ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు రైతు సేవ కేంద్ర సిబ్బందికి వాతావరణ సమాచారం గురించి అవగాహన కల్పించడం తద్వారా వాతావరణ సమాచారానికి అనుగుణంగా వ్యవసాయ పనులు చేపట్టడం వివిధ మార్కెట్ వివిధ పంటల ధరలను వ్యవసాయ యాప్ ద్వారా తెలుసుకోవడానికి ఈ శిక్షణ ఉపయోగకరంగా ఉంటుందన్నారు అంతేకాకుండా డిజిటల్ చెల్లింపులు గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ ఆఫీసర్ శివప్రసాద్ శిక్షకులు చంద్రశేఖర్ వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో డొక్కా సీతమ్మ అన్నదానం

**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రులు అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో శ్రీకాళహస్తి పట్టణంలో ప్రతి గురువారం మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గురువారం 35 వ వారం బస్టాండ్ సెంటర్లో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, దినేష్, వెంకటరమణ యాదవ్, ఉదయ్, ప్రదీప్ కుమార్, దినేష్, మనీ, ముని చంద్ర, హరి, హేమంత్ కుమార్, ముని కుమార్, సాయి, చందు, మహేష్, వీర మహిళలు, కవిత, శారద, గాయత్రి , బత్తేమ్మ, పాల్గొన్నారు.



## వన్యప్రాణుల సంరక్షణపై అధికారుల సమావేశం

**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్ :**



రేణిగుంట మండలం,మా మండూరులో వన్యప్రాణుల సంరక్షణపై తిరుపతి జిల్లా అటవీ శాఖ అధికారుల సమావేశం గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కలెక్టర్ వెంకటేశ్వర్,సిసిఎఫ్ సెల్వం,ఆర్డిఓ రామ్మోహన్,తిరుపతి జిల్లా అటవీ శాఖ అధికారి వివేక్,బయో ట్రీమ్ స్టేట్ సెల్వి కల్చరిస్ట్ నరేందిరన్,ఫ్లయింగ్ స్క్వాడ్ డిఎఫ్ఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శేషాచల కొండల్లోని వన్యప్రాణుల సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు.అలాగే గత సంవత్సరం శ్రీకాళహస్తి రేంజ్ లో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన ఎం. వెంకటేష్ కుటుంబానికి రెండవ విడత ప్రభుత్వం మంజూరు చేసిన నాలుగు లక్షల రూపాయల పరిహారాన్ని వారి కుటుంబానికి అందజేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ విధులు నిర్వహిస్తూ మృతి చెందిన వెంకటేష్ కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.అలాగే..విధులు నిర్వహిస్తూ మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలు ఎక్స్గ్రేషియా కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.అటవీ శాఖలో ఉన్నటువంటి సమస్యల పరిష్కారానికి చర్చించి,అమలయ్యే విధంగా కృషి చేస్తామని కలెక్టర్ వెంకటేశ్వర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి,శ్రీకాళహస్తి ఎఫ్ఆర్ఓలు సుదర్శన్ రెడ్డి,లోకేష్,దేవరాజులు, డిఆర్ఓలుఎఫ్బిఓలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు పంపిణీ

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**



విభ ఇంగ్లీష్ వర్డ్ పవర్ ఛాంపియన్ షిప్ రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి జాతీయ సైన్స్ వారోత్సవాల్లో మీకు నచ్చిన శాస్త్రవేత్త అనే అంశంపై వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులను కాంగ్రెస్ పార్టీ నేత తలపా దామోదరం రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణం, కుమారస్వామి తిప్ప నందు గల మున్సిపల్ అప్పర్ ప్రైమరీ స్కూల్ లో చదువుతున్నటువంటి విద్యార్థులు విభ ఇంగ్లీష్ వర్డ్ పవర్ ఛాంపియన్ షిప్ రాష్ట్ర స్థాయి పోటీలలో శ్రీకాళహస్తి నుంచి అబ్దుల్ ఘని అను విద్యార్థి రాష్ట్రస్థాయిలో 3 వ ర్యాంకు సాధించడం, అదేవిధంగా జిల్లాస్థాయి సైన్స్ వారోత్సవాల్లో భాగంగా మీకు నచ్చిన శాస్త్రవేత్త అనే అంశంపై వ్యాసరచన పోటీలలో జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన షేక్ హూస్నా వారిని దుశ్యాలువాతో, విద్యాసామాగ్రి అందించి ఘనంగా సన్మానించి రానున్న రోజుల్లో చదువులో బాగా రానించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ ఇన్చార్జ్ ఎస్.కె అన్సర్ హుస్సేన్, తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరిముల్లా, కెకెసి నియోజకవర్గ అధ్యక్షులు ఫక్రుద్దీన్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ మైనారిటీ యువజన అధ్యక్షులు సలీం, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ కే జిలాని, మునిరాజా తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీల అభివృద్ధి సంక్షేమం. బొజ్జల లక్ష్యం

**శ్రీకాళహస్తి అర్బన్ మేజర్ న్యూస్ :**



శ్రీకాళహస్తి నియోజకవర్గం మైనార్టీలు సంక్షేమం. అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పనిచేస్తున్నారని శ్రీకాళహస్తి ఐటీడీపీ అధ్యక్షులు షేక్ ఖాదర్ తెలిపారు. ఇందుకు అసెంబ్లీలో మసీదులు, ఈద్గాలు, దర్గాలు, షాదీ మహాళ్లు, బర్రెలగ్రౌండ్ల అభివృద్ధి కోసం ప్రస్తావించడాన్ని నిదర్శనంగా పేర్కొన్నారు. గతైదేళ్ల వైసీపీ పాలనలో మైనార్టీలు అభివృద్ధిని విస్మరించడమే గాక కొన్ని పరిణామాలు కించపరిచేలా చేశాయన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో సంక్షేమం కోసం చేస్తున్న ప్రయత్నాలతో మైనారిటీలు అభివృద్ధి సాధ్యమనే నమ్మకం కలిగిస్తోందని తెలిపారు. ప్రస్తుతం అభివృద్ధికి నోచుకోక దుస్థితికి చేరుకున్న మసీదులు, ఈద్గాలు, దర్గాలు, షాదీ మహాళ్లు, బర్రెలగ్రౌండ్లను అభివృద్ధి పరచడానికి అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లి అవసరమైన సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే చేసిన ప్రయత్నం సంతోష పెడుతోందని తెలిపారు. గతంలోనూ స్వర్గీయ మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మైనారిటీలు సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆయన వారసునిగా సుధీర్ రెడ్డి కూడా మైనారిటీలు సంక్షేమం, అభివృద్ధికి దృష్టి సారించడం హర్షనీయమన్నారు. పవిత్ర ఈ రంజాన్ మాసంలో మైనారిటీలు సంక్షేమం గురించి అసెంబ్లీలో చర్చ తీసుకు వచ్చిన ఎమ్మెల్యేగా సుధీర్ రెడ్డి నిలిచారని తెలిపారు. మైనారిటీలు సంక్షేమమే కాకుండా అన్ని వర్గాలు అభ్యున్నతికి ఎమ్మెల్యే కృషి అభినందనీయమని పేర్కొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో హెూలీ పండుగ ఘనంగా - ప్రజల భద్రతకు ప్రత్యేక చర్యలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** హెూలీ పండుగను ప్రజలు ఆనందంగా, భద్రంగా జరుపుకోవాలని పోలీస్ వారు సూచించారు. రంగుల పండుగ సందర్భంగా గాండ్ల మెట్ట కూడలి వద్ద, కార్వేటి నగరం పట్టణం సుమారు 15 మంది పోలీస్ వారుతో పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఎస్ఐ రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెూలీ పండుగను సంస్కృతిని కాపాడే విధంగా, పరస్పర గౌరవంతో జరుపుకోవాలి. ఎవరైనా బలవంతంగా రంగులు చల్లడం, అసభ్యంగా ప్రవర్తించడం, మహిళలను అసహజంగా వేధించడం వంటి ఘటనలు చోటు చేసుకుంటే తక్షణమే 112 నంబర్‌కు సమాచారం అందించాలని మనవి. ప్రజల గమనికకు, పోలీస్ అత్యవసర నంబర్ 100 ఇకపై 112 గా మార్చబడింది. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు 112 నంబర్‌కు కాల్ చేసి సహాయాన్ని పొందగలరు. పౌరులందరూ బాధ్యతగా వ్యవహరించి, ఇతరులకు అసౌకర్యం కలిగించకుండా పండుగను సురక్షితంగా, శాంతియుతంగా జరుపుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సెలవులు సరదాగా గడపండి – భద్రతా నిబంధనలు పాటించండి.

## చంద్రగిరి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడిగా కొట్టాల చంద్రశేఖర్ రెడ్డి



**చంద్రగిరి,మేజర్ న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాలకు ఆరుగురుని పార్టీ అధ్యక్షులుగా నియమిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. చంద్రగిరి మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా కొటాల చంద్రశేఖర్ రెడ్డి, రామచంద్రాపురం మండలం పార్టీ అధ్యక్షునిగా ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, తిరుపతి రూరల్ మండలం పార్టీ అధ్యక్షుడుగా కొత్తపాటి మునీశ్వర్ రెడ్డి, చిన్నగొట్టిగల్లు మండలం పార్టీ అధ్యక్షుడుగా సింహాల మోహన్, ఎర్రావారిపాళెం మండల పార్టీ అధ్యక్షుడుగా నాగార్జునరెడ్డి, పాకాల మండలం పార్టీ అధ్యక్షుడుగా నంగా నరేష్ రెడ్డిని నియమించారు. చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సిఫార్సు మేరకు ఆరుగురుకి మండల పార్టీ అధ్యక్ష పదవులు వరించాయి. ఈమేరకు మండల పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైనకొట్టాల చంద్రశేఖర్ రెడ్డి చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కొట్టాల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ పార్టీ పటిష్టత కు అహర్నిశలు శ్రమిస్తామని వెల్లడించారు. మండల పార్టీ అధ్యక్షులుగా నియమితులైన వారికి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్వయంగా ఫోన్ చేసి అభినందనలు తెలుపుతూ జగనన్న స్ఫూర్తితో పోరాటాలకు మనమంతా సిద్ధం కావాలన్నారు.

## తొలి మహిళా కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ

**కుప్పం, మేజర్‌న్యూస్:**




పట్ట ణంలోని టిడిపి కార్యాల యం నందు కుమ్మర శాలి వాహన సాధికార కమిటీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో తొలి మహిళ కవయిత్రి ఆతుకూరి మొల్ల మాంబ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం హాజర య్యారు. ముందుగా ఆతుకూరి మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ రామాయణా న్ని సంస్కృతం నుండి తెలుగుకు అనువదించిన ఘనత ఆతుకూరి మొల్లమాంబకు దక్కిందన్నారు. ఆమె సేవలను గుర్తించిన సీఎం చంద్రబా బు తొలి మహిళ కవయిత్రి జయంతి వేడుకలను అధికారికంగా జరుపు కోవడానికి ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి. మనోహర్, మున్సిపల్ అధ్యక్షులు రాజ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి గోపీనాథ్, క్లస్టర్ ఇంచార్జ్ సతేంద్ర శేఖర్, మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, విస్తీర్ణ కమిటీ సభ్యులు కన్నన్, కొత్తపేట యూనిట్ ఇంచార్జ్ అప్పు, టి ఎన్ ఎస్ ఎఫ్ మునియప్ప, బిటిఎఫ్ విజయ్, గోనుగురు రవి, జయలక్ష్మి, కుమ్మర శాలివాహన కుల పెద్దలు సాంబరాజు ఒడియార్, శికామణి ఒడియార్, మురుగన్ ఒడియార్, మూర్తి ఒడియార్ పాల్గొన్నారు.